ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -179 పేజీలు - 084 వెల - 04/- మంగళవారం 22 ఏప్రిల్ 2025

# పరస్పర లబ్ధికి పెద్దపీట

## మోడీ నివాసంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చర్చలు

- ఇరుదేశాల ప్రజల సంక్షేమంపైదృష్టి
- ఈ ఏడాదిలో ట్రంప్ భారత్ పర్యటన
- భారతీయ వస్త్రధారణలో వాన్స్ ముగ్గురు పిల్లలు
- త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం
- అక్షరధామ్ సందర్శించిన వాన్స్ కుటుంబం
- క్రాఫ్ట్ ఎంపోరియంలో స్థానికఉత్పత్తుల కొనుగోలు
- నేడు జైపూర్కు జేడీ వాన్స్‌ఫ్యామిలీ...
- అటునుంచి ఆగ్రాకు పయనం



న్యూఢిల్లీ: ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి : ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ సోమవారమిక్కడి తన అధికారిక నివాసంలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇద్దరు నేతలు వాణిజ్యం. రక్షణ టెక్నాలజీతో పాటుగా ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా మోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాదిలో భారత్లో ఆయన పర్యటన కోసం తాము ఎదురు చూస్తున్నట్లు ప్రధాని తెలిపారు. "ప్రధాని మోడీ, అమెరికా ఉపాధ్యక్షుడు ద్వైపాక్షిక సహకారానికి చెందిన సలు ప్రాంతాల్లో పురోగతిని సానుకూలంగా సమీక్షించారు. ఉభయ దేశాల ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టిన పరస్పరం లబ్ధి చేకూర్చే భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న సంప్రదింపుల్లో కీలకమైన పురోగతిని వారు స్వాగతించారు' అనిప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే ఇంధనం, రక్షణ, వ్యూహాత్మక సాంకేతికలు, తదితర రంగాల్లో సహకారాన్ని పెంచుకునేందుకు నిరంతరాయంగా ప్రయత్నాలు చేయాలనే నిర్ణయానికి ఉభయులు చేరుకున్నారు.

మిగతాది 2లో...

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత



- రోమన్ క్యాథలిక్ చర్చి అధిపతి పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూత
- వాటికన్‌లోని తన నివాసంలో సోమవారం ఉదయం తుదిశ్వాస
- గత కొంతకాలంగా శ్వాసకోశ, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న పోప్
- మృతిని అధికారికంగా ధ్రువీకరించిన వాటికన్ వర్గాలు
- మరణానికి కొన్ని గంటల ముందు ఈస్టర్ సందేశం ఇచ్చిన పోప్
- ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం



2లో

రోమన్ క్యాథలిక్ చర్చి అధిపతి, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది గౌరవించే క్రైస్తవ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7:35 గంటలకు వాటికన్‌లోని తన నివాసమైన కాసా శాంటా మార్టాలో ఆయన తుది శ్వాస విడిచినట్లు వాటికన్ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి.గత కొంతకాలంగా పోప్ ఫ్రాన్సిస్ శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యుమోనియా, కిడ్నీ సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈ కారణంగా ఫిబ్రవరిలో ఆసుపత్రిలో చేరి 38 రోజుల పాటు చికిత్స పొంది, గత నెలలోనే డిశ్చార్జ్ అయ్యారు. అర్జెంటీనాలో జన్మించిన ఆయన, దక్షిణ అమెరికా నుంచి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ప్రజల పోప్‌గా పేరుగాంచిన ఆయన, సామాజిక అంశాలపై తన గళం వినిపించేవారు.

# 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించండి



2లో

రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ లేఖ

అంబేద్కర్, రోహిత్ వేముల ఎదుర్కొన్న వివక్ష మరెవరూ ఎదుర్కోకూడదన్న రాహుల్ గాంధీ

రెండు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రికి కూడా లేఖ రాసిన రాహుల్ గాంధీ

# లక్ష కోట్ల పనులకు మే 2న ప్రారంభోత్సవం!

సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం.

భారీ బహిరంగ సభకు 5 లక్షల మంది అంచనా, విస్తృత ఏర్పాట్లు.

ప్రారంభోత్సవం మరుసటి రోజు నుంచే పనులు మొదలు

కూటమి నేతలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు.



విజయవాడ,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా శ్రీకారం చుట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మే 2వ తేదీన ప్రధాని అమరావతిలో పర్యటించి, సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారని మంత్రుల కమిటీ వెల్లడించింది. ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై కమిటీ ప్రత్యేకంగా దృష్టి సారించింది.ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై చర్చించేందుకు మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్ లతో కూడిన కమిటీ విజయవాడలోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఆర్డీఏ అధికారులు,

మిగతాది 2లో...



# నేడు జగన్ అత్యంత కీలక సమావేశం

నేడు వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం

తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కీలక నేతల సమావేశం

వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ స్టేట్ కోఆరినేటర్ గా సజ్జల

2లో



# ఢిల్లీలో బాబు బిజీ బిజీ !

అమరావతిఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :

ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తుతం విదేశాలలో ఉన్న సంగతి తెలిసిందే. ఆయన వజ్రోత్సవ జన్మ దినాన్ని ఈసారి ప్రత్యేకంగా ఫారిన్ లో చేసుకున్నారు. బాబుకు ఇది 75వ జన్మదినం ఒక ల్యాండ్ మార్క్ ఈవెంట్. దాంతోనే ఆయన ఎన్నడూ లేని విధంగా విదేశాల్లో తన పుట్టిన రోజు ఉత్సవాలను జరుపుకున్నారు. ఇదిలా ఉంటే బాబు ఊసు లేకుండా ఆయన మాట వినకుండా ఏపీలో నాలుగైదు రోజులు గడచిపోయాయి. మామూలుగా అయితే ఏపీకి దూరంగా ఉండరు. ఇపుడు కీలకమైన సందర్భం కాబట్టే అలా దూరం వెళ్ళారు. అయినా సరే కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే ఆయన తిరిగి వస్తున్నారు. ఇక చంద్రబాబు వస్తూనే ఫుల్ బిజీ కానున్నారు. ఆయన మంగళవారం షెడ్యూల్ అంతా ఢిల్లీలో ఫుల్ బిజీగా మారబోతోంది. బాబు సోమవారం రాత్రికి ఢిల్లీలో ల్యాండ్ అవుతారు.

మిగతాది 2లో...

# రాజ్ కసిరెడ్డి అరెస్ట్

రాజేష్ రెడ్డి పేరుతో రాజ్ కసిరెడ్డి తప్పించుకునే ప్రయత్నం?

ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి

శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు

గోవాలో అరెస్ట్ తప్పదని, మారు పేరుతో హైదరాబాద్ రాక!

నకిలీ ఐడీతో విదేశాలకు వెళ్లే ప్రయత్నం!



అమరావతిఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి : ఏపీ లిక్కర్ స్కాం కేసు నిందితుడు రాజ్ కసిరెడ్డిని ఎట్టకేలకు సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. రాజ్ కసిరెడ్డిని ఏపీ పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి... రాజేష్ రెడ్డి అనే మారు పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేసినట్టు వెల్లడైంది. నకిలీ ఐడీతో పరారయ్యేందుకు ప్రణాళిక రచించాడు. గోవాలో అరెస్ట్ తప్పదని, మారు పేరుతో హైదరాబాద్ చేరుకున్నాడు. సిట్ విచారణ తప్పించుకునేందుకు నకిలీ ఐడీతో హైదరాబాద్ నుంచి విదేశాలకు పారిపోయేందుకు ప్రణాళిక వేసినట్టు సమాచారం. అయితే, పోలీసులు ఆ ప్లాన్ ను భగ్నం చేశారు.తాను రేపు సిట్ విచారణకు హాజరవుతానని, అందుకే వచ్చానని రాజ్ కసిరెడ్డి చెప్పగా... మీరు సిట్ విచారణకు హాజరవుతారో లేదో మాకు అనుమానంగా ఉంది, అందుకే మేమే తీసుకెళు తున్నాం అంటూ ఆయనను ఏపీ పోలీసులు అక్కడి నుంచి తరలించినట్టు తెలిసింది.

# ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్

## : పెట్టుబడులకు సీఎం రేవంత్ పిలుపు

ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం పర్యటన

ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్, శ్రీధర్ బాబు.



ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి : తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. ప్రతిష్ఠాత్మక ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

మిగతా 2లో...

## ఏప్రిల్ 23న పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

### పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు.వి. ఐ.ఎ.ఎస్.

### -అధికారిక వెబ్ సైట్, వాట్సాప్ (మనమిత్ర), లీప్ యాప్ లలో రిజల్ట్స్

**కర్నూలు** ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
మార్చి 2025 SSC పబ్లిక్ పరీక్షల ఫలితాలు మరియు ఓపెన్ స్కూల్ పదో తరగతి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు 23-04-2025న ఉదయం 10.00 గంటలకు విడుదల చేయనున్నాం. అభ్యర్థుల ఫలితాలు https://bse.ap.gov.in, https://apopenschool.ap.gov.in/ వెబ్ సైట్లు, 'మన మిత్ర' (వాట్సాప్), LEAP మొబైల్ యాప్ లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వాట్సాప్ లో 9552300009 నంబర్‌కు »Hi అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై %ూాజ% పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని, వారి రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా వారి ఫలితాల PDF కాపీని పొందవచ్చు. అలానే సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. %ూజూూా% మొబైల్ యాప్ ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా కూడా ఫలితాలు పొందే సౌలభ్యం కల్పించారు

# పరస్పర లబ్ధికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పరస్పర ప్రయోజనం కలిగించే పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను నేతలిద్దరూ పంచుకున్నారు.ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ ఏడాదిలో భారత్ సందర్శించను న్నారు. అయితే ఎప్పుడు వచ్చేది ఇంకా నిర్ధారించలేదు. ట్రంప్ విధించిన సుంకాలు అంతర్జాతీయ వాణిజ్యానికి దారితీయడం, ఆ తర్వాత సుంకాల విధింపుపై ఆయన 90 రోజుల విరామం ప్రకటించిన నేపథ్యంలో భారత్కు అమెరికా అధ్యక్షుడి ప్రకటన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. కుటుంబ సభ్యుల సమక్షంలో ద్వైపాక్షిక చర్చలు అమెరికా ఉపాధ్యక్షుడు భార్య ఉష, ఆయన ముగ్గురు పిల్లల సమక్షంలో మోడీ, వాన్స్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగడం విశేషం. ప్రధాని మోడీ ఐదుగురికి డిన్నర్ ఇచ్చారు. అంతకుముందు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వా భారత్లో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని పాలమ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. వాస్తో పాటుగా భారతసంతతికి చెందిన ఆయనసతీమణి ఉష ముగ్గురు పిల్లలు ఎవాన్(7), వివేక్ (4), మీరాబెల్ (3) ఉన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్వాగతం పలికారు.భారతీయ సంప్రదాయ వస్త్రాల్లో విమానం నుంచి దిగివస్తున్న తమ సంతా నంలో అందరిక న్నా వయస్సులో చిన్నదైన మీరాబెల్ను వాన్స్ ఎత్తుకొని మరీ కిందకు తీసుకువచ్చారు. ఎవాన్ వివేక్ నీలం, పసుపు రంగు కుర్తాలను ధరించ గా, మీరాబెల్ అనార్కలి సయిల్ సూటిలో కనిపిం చింది. ఈ సందర్భంగా ముగ్గురు పిల్లలతో కేంద్ర మంత్రి కరచాల నం చేశారు. భారత త్రివిధ దళాల నుంచి అమెరికా ఉపాధ్యక్షుడు గౌరవ వందనం స్వీకరించారు. పటిష్టమైన భద్రత మధ్య అమెరికా ఉపాధ్యక్షుడు కుటుంబ సమేతంగా బస చేసే నిమిత్తం అత్యంత విలాసవంతమైన ఐటీసీ మౌర్య షెరబాన్ హెూటలకు చేరుకున్నారు.

## 'రోహిత్ వేముల' చట్టాన్నిరూపొందించండి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. రాష్ట్రంలో యువత హత్యలను నిరోధించేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని ఆ లేఖలో కోరారు. రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు అర్ధాంతరంగా తమ జీవితాలను ముగించారని ఆ లేఖలో పేర్కొన్నారు.
ఇలాంటి ఆత్మహత్యలను నివారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో యువత హత్యలను ఆపేందుకు ఈ కొత్త చట్టాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రోహిత్ వేములతో పాటు లక్షలాది మంది ఎదుర్కొన్న వివక్షను ఇతరులు ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని సూచించారు. రాహుల్ గాంధీ రెండు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కూడా 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని లేఖ రాశారు.

## నేడు జగన్ అత్యంత కీలక సమావేశం

### నేడు వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం

విజయవాడ,: వైసీపీ అధినేత జగన్ అధ్యక్షతన నేడు ఆ పార్టీ కీలక సమావేశం జరగబోతోంది. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం నేడు ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుంది. వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరగనుంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత పొలిటికల్ అడ్వైజరీ సమావేశం జరగనుండటం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలపై పార్టీ కీలక నేతలతో జగన్ చర్చించనున్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నేతలకు జగన్ దిశా నిర్దేశం చేయనున్నారు.
ఇప్పటికే పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ పూర్తి స్థాయిలో పునర్వ్యవస్థీకరించారు. 33 మందిని పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ కమిటీకి స్టేట్ కోఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహరిస్తారని వైసీపీ కేంద్ర కార్యాలయం ఇప్పటికే ప్రకటించింది.

# ఢిల్లీలో బాబు బిజీ బిజీ !

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఆయన తన విధులలో పూర్తిగా నిమగ్నం కానున్నారు. ఆయన వరసబెట్టి కేంద్ర మంత్రులతో భేటీలు వేయనున్నారు. ఈ మేరకు ఆయా మంత్రుల అపాయింట్మెంట్లు ఖరారు అయ్యాయని అంటున్నారు. ఆయన తొలుత కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటి లో భేటీ అవుతారు. ఏపీలో పోలవరం తరువాత బాబు మానస పుత్రిక అయిన బనకచర్ల ప్రాజెక్ట్ కోసం కేంద్ర మంత్రితో చర్చిస్తారు అని అంటున్నారు. ఈ ప్రాజెక్ట్ కనుక పూర్తి అయితే ఏపీ సశ్యశ్యామలం అవుతుంది. ఏపీలో ఉన్న కీలకమైన ప్రాంతం రాయలసీమకు సాగు తాగు నీరు గోదావరి మిగులు జలాల తరలింపు ద్వారా ఈ పథకం తో అందిస్తారు. ఈ పథకానికి డెబ్బై నుంచి ఎనభై వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఒక అంచనా వేశారు మరి దానిని అవసరం అయిన నిధులను సమకూర్చాలని కేంద్రాన్ని ఈ భేటీ సందర్భంగా బాబు కోరుతారు అని అంటున్నారు. అలాగే ఈ పథకానికి అనుమతులు కూడా కేంద్రం నుంచి బాబు కోరనున్నారు. మరో వైపు చూస్తే కనుక కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తో కూడా చంద్రబాబు భేటీ అవుతారని చెబుతున్నారు. ఆయన ఏపీకి సంబంధించిన పలు అంశాలను ఆయనతో చర్చిస్తారు అని తెలుస్తోంది. ఇక కీలకమైన ప్రధానమైన భేటీని ఆయన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో కూడా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ ఇద్దరు నాయకులూ ఏమి మాట్లాడుతారు అన్నది చర్చగా ఉంది. అదే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కూడా బాబు భేటీ అవుతారని అంటున్నారు. ఇలా కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి సంబంధించిన పెండింగ్ అంశాలు ఇతర అభివృద్ధి పనులపై చర్చించనున్నారని అంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై కేంద్ర ప్రభుత్వ సహకారం కోరడమే ఈ భేటీల వెనక ముఖ్య ఉద్దేశ్యం అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే కనుక చంద్రబాబు ఫారిన్ టూర్ నుంచి వస్తూనే ఫుల్ బిజీ కానున్నారు అన్న మాట.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

న్యూఢిల్లీఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెరటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెరటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.
పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు–. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు–. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# లక్ష కోట్ల పనులకు మే 2న ప్రారంభోత్సవం!

వివిధ శాఖల కార్యదర్శులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కూడిన నిర్వహణ కమిటీ సభ్యులు, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మే 2న ప్రధాని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఏర్పాట్ల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కమిటీ అధికారులను ఆదేశించింది.ప్రధాని పర్యటన సందర్భంగా అమరావతిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సుమారు 5 లక్షల మంది ప్రజలు హాజరవుతారని మంత్రుల కమిటీ అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా సభా ప్రాంగణం, హెలిప్యాడ్ల నిర్మాణం, సభకు చేరుకునే రహదారుల అభివృద్ధి, పార్కింగ్ సౌకర్యాలు, వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలను కల్పించడంపై మంత్రులు అధికారులతో చర్చించారు. జన సమీకరణ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని అమరావతికి చేరుకుంటారని, సాయంత్రం 5:20 వరకు కార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్ తెలిపారు.అమరావతి పునర్నిర్మాణ వేదిక నుంచే ప్రధాని మోదీ లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రారంభోత్సవం లేదా శంకుస్థాపన చేస్తారని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ఈ పనులన్నింటికీ ఇప్పటికే ఆర్థిక వనరులు సమకూరాయని, కాంట్రాక్టర్లను కూడా ఖరారు చేశారని ఆయన తెలిపారు. "ప్రధానమంత్రి గారు పనులను ప్రారంభించిన మరుసటి రోజు నుంచే క్షేత్రస్థాయిలో పనులు మొదలయ్యేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం" అని పయ్యావుల కేశవ్ వివరించారు.
గత ప్రభుత్వ హయాంలో రాజధాని కోసం భూములిచ్చిన రైతులు, మహిళలు అనేక ఇబ్బందులు పడ్డారని, వారికి గౌరవం కల్పించే వేదికగా కూడా ఈ కార్యక్రమం నిలవాలని ఆశిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అన్ని జిల్లాల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సమన్వయంతో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ చారిత్రక ఘట్టంలో పాలుపంచుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆహ్వానించారు. ప్రధాని పర్యటనతో అమరావతి అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకుంటాయని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.

# ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్

(మొదటి పేజీ తరువాయి)




తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. ప్రతిష్ఠాత్మక ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పాల్గొన్న తొలి భారత రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఎక్స్‌పోలోని భారత పెవిలియన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ఒసాకా ఎక్స్‌పో వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అపార అవకాశాలను వివరించారు. సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన ప్రభుత్వం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణకు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "హైదరాబాద్‌కు రండి, మీ ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయండి. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచ దేశాలకు తెలంగాణను ఉత్పత్తి కేంద్రంగా మార్చుకోండి" అంటూ జపాన్ కంపెనీలను సీఎం సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ, జపాన్ మధ్య చారిత్రక స్నేహ బంధాన్ని బలమైన భాగస్వామ్యంగా మార్చుకుందామని, నూతన ఆవిష్కరణలతో భవిష్యత్తుకు బాటలు వేద్దామని పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వివరించారు. హైదరాబాద్‌లో 30,000 ఎకరాల విస్తీర్ణంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మిస్తున్నామని, ఇది పర్యావరణ హితం, ఇంధన సామర్థ్యం, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీకి కేంద్రంగా ఎదుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జపాన్‌కు చెందిన మరుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చుట్టూ నిర్మిస్తున్న 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ఔటర్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎగుమతుల కోసం సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్టును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా 55 కిలోమీటర్ల మేర అర్బన్ గ్రీన్ వే అభివృద్ధికి టోక్యో, ఒసాకా నగరాల అనుభవాలు స్ఫూర్తినిస్తాయని అభిప్రాయపడ్డారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే తనదైన ముద్ర వేసిందని, ఇప్పుడు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లోనూ పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జయేశ్ రంజన్ మాట్లాడుతూ, యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామని, ఇది ఉపాధి, వ్యాపార అవకాశాలను పెంచుతుందని అన్నారు.
ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ద్వారా రాష్ట్ర సాంస్కృతిక వైభవం, పర్యాటక ఆకర్షణలు, పారిశ్రామిక ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేయనున్నారు. ఈ వేదిక ద్వారా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



# లక్ష దాటేసిన బంగారం ధర

ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం ఇవాళ ఆల్ టైం హై కి చేరింది. అంతర్జాతీయంగా అమెరికా-చైనా సుంకాల ఉద్రిక్తతల మధ్య బంగారం ధర లక్ష రూపాయల మార్క్ చేరుకుంది. డాలర్ బలహీనం కావడం కూడా బంగారం రేటు పెరుగుదలకు దారి తీసింది. ఢిల్లీలో బంగారం ధర పది గ్రాములకు రూ.1 లక్ష రూపాయల దగ్గరకు చేరింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సోమవారం 10 గ్రాములకు రూ.99,800గా ఉంది. దీనికి 3శాతం జీఎస్టీ కలిపితే పది గ్రాముల గోల్డ్ ధర అక్షరాలా.. ఒక లక్షా 2వేల 794(1,02,794). శు క్రవారం 10 గ్రాముల ధర రూ.98,150 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితులే బంగారం పెరుగుదలకు కారణంగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.అటు, 99.5% స్వచ్ఛమైన బంగారం కూడా గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. మునుపటి మార్కెట్ ముగింపులో 10 గ్రాములకు రూ.97,700 కాగా, ఇవాళ 10 గ్రాములకు రూ.99,300 కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. కాగా, ఈ సంవత్సరం ప్రారంభం నుండి, బంగారం ధర రూ.20,850 పెరిగింది. ఇది గత సంవత్సరం ముగింపు నుండి 10 గ్రాములకు 26.41% పెరుగుదలను నమోదు చేసింది. బంగారంతో పాటు, ఇవాళ వెండి ధరలు కూడా పెరిగాయి. కిలోకు రూ.500 పెరిగి రూ.98,500కి చేరుకున్నాయి. శుక్రవారం కిలోకు రూ.98,000 వద్ద వెండి రేటు ఉంది.ఇక, మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్‌లో, జూన్ డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ రూ.1,621 పెరిగి, (1.7 శాతం) 10 గ్రాములకు రూ.96,875 కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో, స్పాట్ గోల్డ్ కూడా వార్తల్లో నిలిచింది. ఔన్సుకు 3,397.18 రికార్డు గరిష్టానికి చేరుకుంది. తరువాత ఔన్సుకు %ఖూణ% 3,393.49కి కొద్దిగా తగ్గింది. ప్రపంచ స్థాయిలో, బంగారం ఫ్యూచర్స్ మొదటిసారిగా గణనీయమైన 3,400 పరిమితిని అధిగమించడం విశేషం.ఇక హైదరాబాద్ మార్కెట్లో ఇవాళ ధరలు చూస్తే 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములకు 94,660గా ఉంది. అదే, 22 క్యారెట్ల బంగారం ధర అయితే, 90, 150 ఉంది. విజయవాడలో కూడా ఇవే ధరలు ఉన్నాయి.

# హెపటైటిస్ బి, సి వైరస్ పై అవగాహన పొంది చికిత్సలు తీసుకోండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 21:** హెపటైటిస్ బి, సి వైరస్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పొంది నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకొని అందుకు తగ్గ నివారణ వ్యాక్సిన్లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను సూచిస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి వినతులు స్వీకరించిన అనంతరం హెపటైటిస్ బి, సి వైరస్ పై మైక్రోబయాలజీ విభాగాధిపతి డా. శ్రీనివాస్ తో జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని 2022లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా అభివృద్ధి చేసారన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి వచ్చే ప్రజలకు విస్తృత సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా హెపటైటిస్ బి, సి వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రజలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్న హెపటైటిస్ బి, సి వైరస్ పరీక్షలను చేయించుకొని....పాజిటివ్ గా నిర్ధారణ అయితే ఉచితంగా వైద్య సేవలు పొందడంతో పాటు ప్రజల్లో హెపటైటిస్ బి, సీ వైరస్ పై విస్తృత అవగాహన తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతి రోజూ హెపటైటిస్ బి, సి వైరస్ పరీక్షలు నిర్వహించే ఏకైక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నంద్యాల జిల్లా కేంద్రంలో మాత్రమే ఉందన్నారు. మండల, గ్రామ స్థాయిలో సిహెచ్సి, ఏరియా ఆసుపత్రుల్లో కూడా హెపటైటిస్ పరీక్షలు నిర్వహిస్తారన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందజేసే ఇతర వైద్య సేవలను కూడా ప్రజలు పెద్ద ఎత్తన సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా 254 మిలియన్స్ జనాభా హెపటైటిస్ వైరస్ వల్ల ఇబ్బందులు గురవుతున్నారని అందులో భారత్ రెండవ స్థానంలో ఉందన్నారు. హెపటైటిస్ వైరస్ వ్యాప్తి నివారణ కోసం 2018 లో నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ ను అమలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు హెపటైటిస్ బి కేసులు 1.90 శాతం, హెపటైటిస్ సి 0.17 శాతం మేరకు నమోదు అవ్వడం జరిగిందన్నారు. వైరస్ ను నిర్ధారణ చేయడానికి ర్యాపిడ్, ఎలిసా, వైరల్ లోడ్ టెస్టుల ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చు అన్నారు. హెపటైటిస్ వైరస్ నివారణ కోసం నాలుగు డోసులు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. హెపటైటిస్ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారు ఎవ్వరైనా హెపటైటిస్ పరీక్ష చేసుకొని పాజిటివ్ గా నిర్ధారణ అయితే వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. హెపటైటిస్ వైరస్ లు లాలాజలం, ఇతరులకు వాటిని ఇంజెక్షన్లు ఇంకొకరికి వాడడం, బ్లేడు తదితర వాటి ద్వారా వ్యాప్తి చెందుతున్నారు. ఇతర జబ్బుల మాదిరిగా హెపటైటిస్ వైరస్ వ్యాధి లక్షణాలు బహిర్గతం కావని ఇతర పరీక్షలు చేసుకున్నప్పుడు మాత్రమే బయటపడే అవకాశం ఉంటుందన్నారు. ఇంట్లో ఒకరికి హెపటైటిస్ వైరస్ నిర్ధారణ అయితే ఇంట్లో అందరూ పరీక్షలు చేసుకొని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 21:** మహానంది మండలంలోని గాజులపల్లి గ్రామం ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం 2 లో అంగన్వాడీ టీచర్ కె.లక్ష్మి నారాయణమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. తమ అంగన్వాడి కేంద్రంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పదిమంది చిన్నారులను, డిపీఈపీ పాఠశాలలో ఒకటవ తరగతి విద్యాభ్యాసం కొరకు చేర్పించడం జరిగిందన్నారు. ఇక్కడ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న చిన్నారులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులకు ప్రత్యేకంగా టోపీలు తయారు చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఆటపాటలతో కూడిన విద్య బోధన అందిస్తున్నామని తెలిపారు.మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఈపి పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అధికారిక కుర్చీలో..
## అనధికార వ్యక్తి.



**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 21**
అధికారిక కుర్చీలో ఒక అనధికారిక వ్యక్తి కూర్చోడం సోమవారం చర్చనీయాంశంగా మారింది. మహానంది మండల తాసిల్దార్ కార్యాలయంలోని వీఆర్వోల చాంబర్ నందు ఒక అనధికారిక వ్యక్తి వీఆర్వోలు కూర్చునే స్థానంలో కూర్చోవడం ఒక విశేషం అయితే, ఒక విఆర్ఓ నిలబడగా మరో విఆర్వో ప్లాస్టిక్ కుర్చీ వేసుకుని కూర్చోడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ అనధికారిక వ్యక్తి వీఆర్వోల స్థానంలో కూర్చుని వారికి సూచనలు సలహాలు ఇవ్వడం వివాదాస్పదంగా మారింది . ఇంతకు అక్కడ అధికారులు ఎవరూ అనధికారులు ఎవరు.

# రైతులకు వ్యతిరేకంగా ట్రంప్ మరియు మోడీ చేసుకుంటున్న ఒప్పందాలు రద్దు చేయాలి.

**-అమెరికా దేశ ఉపాధ్యక్షుడు జె.డి . వాన్స్ గో బ్యాక్ అంటూ నిరసన తెలిపిన రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాలు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:** భారతదేశంలోని వ్యవసాయ రంగం, పాడి పరిశ్రమ, మత్స్య సంపద మొదలగు రంగాల్లో ని రైతాంగానికి నష్టం కలిగించే విధంగా భారత దేశ వ్యవసాయ ఉత్పత్తుల పైన అమెరికా విధిస్తున్న సుంకాలను తగ్గించాలని, అమెరికా కు లొంగిపోయి వారికి అనుకూలమైన విధానాలను అవలంబిస్తున్న భారత ప్రధాని మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ, అలాగే అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ భారతదేశంలో పర్యటించడం మానుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘం సిఐటియు ల ఆధ్వర్యంలో రైతులు ,కూలీలు, కార్మికులు నంద్యాలలోని తిక్క స్వామి సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేరైతు సంఘం జిల్లా సహాయ కార్యక్రమాలు టి .రామచంద్రుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తోట మద్దులు, , వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహకహాయ కార్యదర్శి నరసింహ నాయక్, సిఐటియు జిల్లా నాయకులు వెంకట లింగమయ్య మాట్లాడుతూ.. భారతదేశంలో అమెరికా దేశం ఉపాధ్యక్షుడు జె.డి . వాన్స్ భారతదేశ పర్యటనకు వస్తున్నాడు. ఈ సందర్భంగా భారతదేశంలోని వ్యవసాయ రంగం ఉత్పత్తుల ఎగుమతి దిగుమతుల పైన సుంకాల విధింపు పై ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరుగుతున్నామని, ఇప్పటికీ ఎగుమతి దిగుమతి లపైన ట్రంప్ గారు సుంకాలు విధించడం చూస్తుంటే మన దేశాన్ని అమెరికా వాళ్ళు లూటీ చేసే విధంగా ఉన్నాయని, ట్రంపు విధించే షరతులకు లొంగిపోయిన మన దేశ ప్రధాని మోడీ గారు అమెరికాకు అడుగులకు మడుగులు ఒత్తుతో మన దేశ ప్రజల గురించి అభివృద్ధి గురించి మరిచిపోతున్నాడని, మన దేశ సంపదను అమెరికా కొల్లగొట్టుకుపోవడానికి అవకాశం కల్పిస్తున్నాడని అందులో భాగంగానే మనదేశంలో జె.డి వాన్స్ పర్యటన జరుగుతున్నదని, అందువల్లనే రైతులు కార్మికులందరూ ఏకమై ఈ దేశానికి అమెరికా ఉపాధ్యక్షుడు రావద్దు అని, ఈ దేశం అమ్మడానికి సిద్ధంగా లేదని, భారతదేశ ఉత్పత్తుల పైన అమెరికా వేసే సుంకాలనువెంటనే తగ్గించాలని కోరుతూ నేడు దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. గతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో మనదేశంలో వ్యాపారం చేయటానికి ప్రవేశించి దేశం ప్రజలందరినీ దోచుక పోయిన బ్రిటిష్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజానీకం పోరాడి స్వాతంత్రం తెచ్చుకున్నారని, మళ్లీ మన దేశ ప్రధాని మోడీ గారు మన దేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టి , ఈ దేశ ప్రజలందరినీ దోచుకోవటానికి, దేశ సంపదను దోచుకు వెళ్లడానికి అమెరికాతో ఒప్పందాలు చేసుకుంటున్నారు . కావున దేశంలోని రైతాంగం కార్మికులు రాజకీయాలకతీతంగా మోడీ, ట్రంప్ ల దుర్మార్గమైన ఒప్పందాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దేశంలో రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే జోక్యం చేసుకో ని ప్రధానమంత్రి గారు ఈ దేశ రైతాంగం పండించిన పంటలకు మరింత రేటు తగ్గిపోయి అప్పుల పాలు అయ్యే విధంగా ఒప్పందాలు చేసుకుంటున్నారు. కావున ఈ దేశానికి అమెరికన్ ఉపాధ్యక్షుడు రాకను నిరసిస్తూ జె.డి వాన్స్ గో బ్యాక్ అంటూ నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మణ్, బాల వెంకట్, సీనియర్ లాయర్ శంకరయ్య గారు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు %దీ%. రామరాజు, ఏం శ్రీనివాసులు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సురేష్, శ్రీనివాసరెడ్డి, వర్షా కార్మిక సంఘం నాయకులు రత్నమయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 21:** ఏప్రిల్ 21 న ప్రపంచ ప్రసిద్ధ గణిత, ఖగోళ, జోతిష్య శాస్త్రవేత్త శకుంతలాదేవి వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ప్రపంచ ప్రసిద్ధ గణిత, ఖగోళ, జోతిష్య శాస్త్రవేత్త. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్న శకుంతలాదేవి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

## "అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంట్ విజయంతో తెలుగుతేజం నశ్యం ఫైజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మనవడు నశ్యం ఫైజ్, తన అద్భుత ప్రతిభతో అంతర్జాతీయ టెన్నిస్ సింగిల్స్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచి రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణంగా మారాడు. నశ్యం ఫైజ్ చిన్న వయస్సులోనే అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన ఫైజ్ విజయానికి పునాది %-% అతని కృషి, నిబద్ధత మరియు అతని పట్టుదల మాత్రమే. టెన్నిస్ ఆటపట్ల అంకితభావంతో పాటు, కుటుంబం నుంచి వచ్చిన విలువలు, ప్రోత్సాహం ఈ విజయానికి తోడ్పడిన ముఖ్య కారణాలుఈ సందర్భంగా నశ్యం ఫైజ్ మాట్లాడుతూ "నా తాతయ్య ఎన్ఎండి ఫరూక్ గారే నాకు స్పూర్తి. వారి ఆశీస్సులే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చాయి. ఇది నా జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి మాత్రమే కాదు ఇంకా ఎన్నో విజయాలు సాధించి భారతదేశాన్ని గర్వపడేలా చేయాలన్నదే నా లక్ష్యం," అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ "నా మనవడు దేశానికి గర్వకారణంగా మారడం, కేవలం మా కుటుంబానికి కాదు %-% రాష్ట్రానికే గౌరవం. అతని విజయాల్లో తల్లిదండ్రుల మార్గదర్శనం, గురువుల శ్రమ, సమాజం యొక్క ప్రోత్సాహం ఉన్నాయి. అని ఆనందం వ్యక్తం చేశారు. శ్రద్ధ, సమయపాలన, మరియు ఆటపట్ల ప్రేమ ఇవన్నీ కలిసే నశ్యం ఫైజ్ ను ఈ స్థాయికి తీసుకొచ్చాయని ఈ విజయం కొత్తతరం క్రీడాకారులకు ఒక గొప్ప స్పూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ విజయంతో, నశ్యం ఫైజ్ క్రీడా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవడమే కాకుండా, భారత యువతకు ఆశాజ్యోతి గా నిలిచాడని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.




## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"
## కార్యక్రమానికి 96 ఫిర్యాదులు.

**-విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 21:** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 96 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

1) రుద్రవరం మండలం పేరూరు గ్రామంలో సర్వే నంబర్ 757/3 లో ఫిర్యాదికి 3.50 సెంట్ల భూమికలదు. సదరు భూమి రుద్రవరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి ఎస్/ఓ నారాయణ రెడ్డికి కౌలుకు ఇవ్వడం జరిగింది. కౌలు అడిగితే పొలం దగ్గరికి వస్తే చంపేస్తానని బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని పేరూరు గ్రామానికి చెందిన టి. ఎల్లమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

2) 2022 సంవత్సరంలో పెద్ద మాతంగి రవికుమార్ %ం/శీ% పెద్ద మాతంగి సాయిబాబా అను వ్యక్తికి రెండు లక్షలు తన కుటుంబ అవసరాల నిమిత్తం అప్పు ఇచ్చాను. అప్పటినుండి అసలు ఇవ్వకుండా వడ్డీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, పైగా ఎస్సీ ఎస్టీ కేసు పెడతానని బెదిరిస్తున్నాడు.నాకు న్యాయం చేయండని బొంతలవీధిలో నివాసముంటున్న ఎమ్.జయమ్మ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.3)నాకు నంద్యాల టౌన్ జెండా వీధికి చెందిన కరిముల్లా అతని స్నేహితుడు రసూల్ ఇద్దరు కలిసి 2023 వ సంవత్సరంలో 1,22,200/-రూపాయలకు అగ్రిమెంట్ వ్రాయించుకొని బుల్లెట్ వాహనం అమ్మడం జరిగింది.సదరు వాహనానికి 04 కంతులు పెండింగ్ ఉన్నాయని చెప్పినారు వాటిని నేను కట్టాను.కానీ హెచ్డిఎఫ్సి బ్యాంకులో 08 కంతులు పెండింగ్ ఉన్నాయని బ్యాంకు ఫైనాన్స్ వారు తీసుకుని వెళ్లడం జరిగింది. పై ఇద్దరు వ్యక్తులు ఫైనాన్స్ వల్ల వద్ద నుండి బుల్లెట్ బండి విడిపిస్తానని చెప్పి వేరే వాళ్లకు దానిని అమ్మడం జరిగింది. ఇప్పుడు వాళ్లు డబ్బులు ఇవ్వకుండా బుల్లెట్ బండి ఇవ్వకుండా నన్ను మోసం చేశారని వారిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ కు చెందిన షేక్. నాజూ హుస్సేన్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# గిరిజనుల జీవనోపాదులను మెరుగుపరచండి.

**-అటవీ ఉత్పత్తులపై అవగాహన పెంపొందించండి.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 21:**
జిల్లాలోని 14 మండలాలలోని 45 నివాసిత గిరిజన ప్రాంతాల గిరిజనుల జీవనోపాదులపై దృష్టి సారించి అభివృద్ధి చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ శాస్త్రవేత్తలను సూచించారు. సోమవారం ప్రాంతీయ పరిశోధన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై ఏడు రోజుల శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవంలో కలెక్టర్ పాల్గొన్నారు. వ్యవసాయ పరిశోధన అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ ఎం జాన్సన్, ఏడిఆర్సి డిడి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అనాది కాలం నుండి గిరిజన తాండ ప్రాంతాలలో గిరిజనులు వారసత్వ సంపదగా అటవీ మార్గాన్ని ఎంచుకొని అటవీ ఉత్పత్తులను సేకరించి విక్రయించుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పుడిప్పుడే తమ జీవనసరళి మార్చుకొని సమాజంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో చేయూతనిచ్చి వారి జీవనోపాదులను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. తాను ఇప్పటివరకు జిల్లాలో 12 గూడెంలలో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు . జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి నన్నారి మొక్కల పెంపకం, నన్నారి తయారు చేసే యంత్రాలను ఆత్మకూరులో ఏర్పాటు చేసి తద్వారా గిరిజనులు అధిక ఆదాయం పొందడం జరిగిందన్నారు. ఇదే తరహాలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని చేపట్టినట్టయితే నాణ్యమైన తేనెతో పాటు తేనెటీగల వలన వచ్చేటువంటి వివిధ ఉత్పత్తులను కూడా మార్కెటింగ్ చేసి అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకాన్ని సమూహంగా వన్ దన్ వికాస కేంద్రాల ద్వారా చేపట్టినట్లయితే భవిష్యత్తులో నంద్యాల జిల్లా నుంచి తయారుచసిన ఈ తేనెను రాష్ట్ర మొత్తం కూడా సరఫరా చేసేందుకు మంచి వనరులు ఉన్నాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనుభవజ్ఞు చెప్పిన శాస్త్రీయ సలహాలను పాటించి తేనెటీగల పెంపకాన్ని చేపట్టి తమ స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ కోరారు. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ డాక్టర్ ఎం జాన్సన్ మాట్లాడుతూ ఈ ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం చెంచులకు జీవనోపాధి కల్పించుటలో భాగంగా శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం అనే శిక్షణ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం నారపురెడ్డి కుంట గ్రామానికి చెందిన చెంచులకు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం చేపట్టడం వలన అధిక ఆదాయాన్ని పొందడమే కాకుండా వారి యొక్క స్థితిగతులను కూడా మెరుగుపరచుకోవడం సాధ్యమవుతుందని తెలిపార. ఈ శిక్షణ కార్యక్రమం ప్రధానంగా ప్రస్తుతం అవలంబిస్తున్నటువంటి తేనే తీయుట పద్ధతుల కంటే కూడా నాణ్యమైన మరియు అధిక తేనె ను పొందవచ్చన్నారు.ఏడిఆర్సి డిడి కె. చెన్నయ్య నాణ్యమైన తేనె లభ్యత అనేది ప్రశ్నార్ధకంగా ఉన్న పరిస్థితులలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు తేనె తీగల పెంపకందార్లకు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా నల్లమల హనీ బీ పార్క్ బలపనూరు గ్రామం వారు ఏర్పాటు చేసినటువంటి స్టాల్స్ ను సందర్శించి తేనెటీగల పెట్టెల నుండి తేనెను తీసేటువంటి విధానాన్ని తిలకించడం జరిగింది ఈ కార్యక్రమంలో నారపురెడ్డి కుంట గ్రామానికి చెందిన చెంచులు, నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు మరియు బోధనా మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పంట నీటి కుంటల నిర్మాణాలను చేపట్టండి.

**-ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి.**
**-లబ్ధిదారులకు పొసేషన్ సర్టిఫికెట్స్ అందజేయండి.**
**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 21:**
జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన 2500 పంట నీటి కుంటల నిర్మాణ పనులకు రైతులను ప్రోత్సహించి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎంపిడిఓ, ఎపిడీలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఉపాధి హామీ, ఇళ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ పిడి హరిహర గోపాల్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 2500 పంట నీటి కుంటల నిర్మాణ పనులకు రైతులను ప్రోత్సహించి ప్రారంభం కాని నీటి కుంటలను గురువారం లోపు పూర్తి చేయాలని ఎంపిడిఓ, ఎపిడిలను కలెక్టర్ ఆదేశించారు.పంట నీటి కుంట్ల చుట్టూ కూరగాయల పెంపకం, క్యాటిల్ షెడ్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున...ఇన్లెట్, ఔట్లెట్ సరైన దిశలో ఉండే విధంగా టెక్నికల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ సలహా మేరకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంట నీటి కుంటల నిర్మాణాల వల్ల లేబర్ బడ్జెట్ పెరిగి ఉపాధి వేతన దినసరి సరాసరి రేటు కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లో ఫారం ఫాండ్స్ నిర్మాణాలకు అవకాశాలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అలాగే నిర్మించిన పశువుల నీటి తొట్లలో ఎల్లప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు 26,276 పొసిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయాల్సి ఉండగా 8722 పంపిణీ చేయడం జరిగిందని ఇంకా పెండింగ్ లో వున్న 17,440 పొసిషన్ సర్టిఫికెట్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ, తాసిల్దార్లను ఆదేశించారు. బండి ఆత్మకూరు, మిడ్తూరు మండలంలో ఎక్కువ శాతం పోసేషన్ సర్టిఫికెట్స్ పంపిణీ పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన అందజేయాలన్నారు. పోసేషన్ సర్టిఫికెట్స్, ఆదాయ ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయడం ద్వారా ఇంకా అదనపు ఇళ్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని అందుకు ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలను జూన్ 10వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. అదే విధంగా నిర్మాణంలో ఉన్న 893 ఆర్ఎల్, ఆర్సీ ఇళ్ల నిర్మాణాలను కూడా వేగవంతంగా చేయాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు స్వచ్ఛ ఆంధ్ర, హౌసింగ్ అంశాలపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు పివిటిజిలకు లక్ష రూపాయలచే ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ నెల 25, 26వ తేదీలో భారత ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ పర్యటించనున్న సందర్భంగా ముమ్మర ఏర్పాట్లు చేయాలని చేయాలని ఈఆర్ఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 14 మండలాల్లో 45 హ్యాబిటేషన్స్ లో ఉన్న చెంచుగూడెల ఓటర్ల వివరాలను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఎలెక్ట్రోల్ రేషియో శాతం, ఫార్మ్ 6, 7, 8 దరఖాస్తులు, ఓటరు చనిపోతే ఏం చేయాలి ? ఓటరు షిఫ్టింగ్ అయితే ఏం చేయాలి ? ప్రాస్పెక్టివ్ ఓటర్ అంటే ఏంటి ? పిఎస్సీ, డిఎస్సీ అంటే ఏంటి అనే అంశాలపై బిఎల్ఓలకు తెలిసి ఉండాలన్నారు. అదే విధంగా బిఎల్ఓ రిజిస్టర్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బిఎల్ఓలు, బిఎల్ఎ, బిఎల్ఎ సూపర్వైజర్లు కూడా హాజరు కావాలన్నారు. అదే విధంగా బిఎల్ఓలు ఎన్నికల అంశాలపై పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఈఆర్ఓలను కలెక్టర్ ఆదేశించారు.

# రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టండి.

**-పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణ వేగవంతం చేయండి.**

**-పిజిఆర్ఎస్ కు 290 దరఖాస్తులు.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 21:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులలో రీఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రీఓపెన్ దరఖాస్తులు 68 ఉన్నాయని వీటన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెండింగ్లో ఉన్న 1641 దరఖాస్తులను విథిన్ ఎస్ఎల్ఎ లోగా పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. సీఎంఓ కార్యాలయం, విఐపి గ్రీవెన్స్ కు సంబంధించి 15 పెండింగ్లో ఉన్నాయని వీటిని కూడా నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుల అర్జీదారుల అభిప్రాయ సేకరణ వేగవంతం చేసి వంద శాతం పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర యాప్ లో పెండింగ్ లో ఉన్న శాఖలు తక్షణమే సంబంధిత అంశాలను పూరించి ఫోటోలతో సహా అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా పెండింగ్ లో ఉన్న 451




మంది మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా, సిటిజన్ ఈ-కేవైసీ, వర్క్ ఫ్రం హోం డేటా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 40 శాతం మంది మాత్రమే మొబైల్ యాప్ వినియోగిస్తున్నారని ఇంటింటికి వెళ్లి మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరి చేత నంబర్ సేవ్ చేయించి హాయ్ అని మెసేజ్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదర్శించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్లలో ఎల్లప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.

1) చాగలమర్రి మండలం తోడెండ్లపల్లి గ్రామ కాపురస్తుడు జగదేశ్వరరెడ్డి తనకు గ్రామ పొలిమేర లో సర్వే నెంబర్ 265 మరియు 264 లో 7 ఎకరాల 35 సెంట్లు ఉన్నదనీ సంబంధిత పొలాన్ని ఆన్లైన్లో నమోదు చేసి పాస్ పుస్తకం ఇప్పించగలరని కొరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

2) నందికొట్కూరు మండలం బ్రాహ్మణకోట్కూర్ గ్రామానికి చెందిన షేక్ ఇంతియాజ్ బాషా తనకు అభయహస్తం పథకం డబ్బులు క్లెయిమ్ అవ్వటం లేదని... డబ్బులు క్లెయిమ్ అయ్యేలా చేయాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామానికి చెందిన ఫక్రుద్దిన్ గ్రామ పొలిమేర లో సర్వే నెంబర్ 581/1,584 లో 8 ఎకరాల పొలంలో 2024లో అకాల వర్షాల వల్ల మినుము పంట నాశనం అయినది పంట నమోదు ప్రక్రియ కూడా చేసినప్పటికీ సంబంధింత పంట నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో దాదాపు 290 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ధ్వజస్తంభ నిర్మాణానికి విరాళం ఇచ్చిన బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:**నంద్యాల పట్టణంలోని భీమవరం రోడ్డు పివి నగర్ సమీపంలో గల శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు 05-05-2025వ తేదీ నుండి 07-05-2025వ తేదీ వరుకు జరిగే ధ్వజస్తంభ నిర్మాణ నకు 38వ వార్డు వైయస్సార్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు విరాళంగా ఆలయ కమిటీ పెద్దలకు 10,000 రూపాయలు సహాయం అందజేసినాడు.

# స్మశాన స్థలాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:**
నంద్యాల మండలంలోని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ అయిన శ్రీ రాజకుమారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి.బాల వెంకట్ ఆయా గ్రామంలో ఉన్నటువంటి ప్రజాసంఘాల నాయకులు రత్నమయ్య, వరమయ్య, ప్రభుదాస్, కుమార్, పెరుమాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాండురంగాపురం మజరా గ్రామమైన బాపూజీ నగర్, భీమవరం గ్రామాల్లో స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు అవుతున్న నేటికీ చనిపోతే పూడ్చడానికి స్థలాలు లేకపోవడం కాలువలో పూడ్చుకోవాల్సి వస్తుందని అన్నారు.ఆ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ఎప్పుడో 30 సంవత్సరాల కిందట వేసిన స్తంభాలు నేలకు ఒరిగి ఉన్నాయని ఎప్పుడో 35 సంవత్సరాల కిందట వేసినటువంటి సిమెంట్ రోడ్లు పగిలిపోయి చిన్నపిల్లలు ముసలోళ్ళు చాలామంది కిందపడిపోతున్నారని అలాగే సైడు కాలువలు లేక డ్రైనేజీ నీళ్లు పోవడానికి లేక ఇంటి ముందరనే నీటి గుంటలు చేసుకొని బ్రతకవలసినటు వంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బిల్లలాపురం గ్రామంలో స్మశానం ఉంది కానీ ఊర్లో ఉన్నటువంటి మొరిగినీరు అంతా స్మశానంలోనికి పోవడం వల్ల అక్కడ చనిపోతే పుడ్చుకోవడానికి మురుగునీటిలోనే కూర్చోవాల్సినటువంటి పరిస్థితి ఉందని అన్నారు. నంద్యాలకు కూతవేటు దూరంలో ఉన్నటువంటి గ్రామాలలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారులు ఒకసారి గ్రామాలను సందర్శిస్తే ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు తెలుస్తాయని అన్నారు. బాబూజీ నగర్ గ్రామానికి వచ్చే నిధులన్నీ పాండురంగపురంకు తీసుకుపోయి ఆ గ్రామాన్ని అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ పక్కనే ఉన్న ఎక్కువ శాతం దళితులు బీసీలు ఉన్నటువంటి బాబూజీ నగర్ ను గాలికి వదిలేసి పాండురంగాపురం అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు ఆ గ్రామం పై వివక్షత కొనసాగిస్తారని వారన్నారు. నంద్యాల మండలం లోని అన్ని గ్రామాల్లోని ప్రధాన సమస్యలు, స్మశానం స్థలం సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలు పరిష్కరించకుంటే ప్రజలందరినీ కదిలించి దశలవారీగా ఆందోళన చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజలు రత్నమయ్య, వరమయ్య, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, మద్దిలేటి,కృష్ణ, విజయ్, రామసుబ్బయ్య తోపాటు ఆ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను తక్షణమే పునర్దించాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 19:**
జిల్లాలో కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను ఎక్స్ప్రెస్ రైలను తక్షణమే పునర్దించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర జిల్లా ప్రతినిధి బృందం నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు. సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు. జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పకృద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య. జి నాగరాముడు. పాల్గొన్నారు. నిరంతరం కరువు కాటకాలతో అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాజధాని కర్నూల్ నుండి నేటి రాజధాని విజయవాడ కోస్తా ప్రాంతాలకు సౌకర్యంగా ఉండేవిధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దు చేయడం ద్వారా 4 సంవత్సరాలు గడిచిన తిరిగి పునర్దించకపోవడంతో ప్రతినిత్యం విధులు నిర్వహించే ఉద్యోగులు చిరు వ్యాపారాలు వ్యాపారస్తులు చదువుకునే విద్యార్థులు చిరు ఉద్యోగాలు చేసుకునే యువకులు రైతులు వ్యవసాయ కూలీలు పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేనందున ప్రజల సౌకర్యం ఈ కింది రైలు తక్షణమే ప్రవర్తించి ప్రజలకు సౌకర్యం కలిగించాలని అన్నారు.

# అనుచరులకు అండగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 20'**
అమ్మా మీరూ మా ఇంటికా.. అనగానే వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మా కుటుంబానికి అండగా ఉంటున్న మీకు కష్టం వస్తే నేనున్నా అన్న భరోసా ఇచ్చేందుకే వచ్చా అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పడంతో బైరెడ్డి ముఖ్య అనుచరుడు చాకలి కృష్ణ కుటుంబం ఆచర్యానికి గురైంది. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాత ముచ్చుమర్రి గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అనుచరుడు చాకలి కృష్ణ ఇంటికి వెళ్లి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పలకరించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా ఇచ్చి, ఆర్థిక సహాయం అందజేశారు. ఇంకా ఏమైన అవసరం ఉంటే తనను సంప్రదించాలని చాకలి కృష్ణ కుటుంబానికి ఎంపీ శబరి చెప్పారు.

# అక్రమ లే అవుట్లపై ఉక్కుపాదం.

**-మూడు నోటీసులు ఇచ్చిన స్పందించని వైనం.**

**-అనుమతులు లేని లేఅవుట్ ల లో రోడ్లు సర్వే రాళ్లు**

**కట్టడాలు నేల మట్టం చేసిన శిరివెళ్ల మేజర్ పంచాయతీ.**




**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఏప్రిల్ 21:** శిరివెళ్ల మండల కేంద్రంలోని అక్రమ లే అవుట్ వెంచర్లపై శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ అధికారులు ఉక్కు పాదం మోపారు. మూడు దఫాలుగా నోటీసులు జారీ చేసి చేసినప్పటికీ మొండిగా వ్యవహరించిన యజమానులకు చట్టప్రకారం అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి వెంచర్ లు ఏర్పాటు చేసి అనుమతులు తీసుకోకుండా డబ్బులు దండుకునే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు వెలువెత్తాయి. ఈ నేపథ్యంలో గతంలో నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరించి ఎటువంటి చర్యలకు ముందడుగు వేయకుండా విధుల పట్ల కాలయాపన చేసిన అధికారుల వల్ల వెంచర్లు అధికం అయ్యాయని నేడు ఉక్కు పాదం మోపడంతో వెంచర్ నిర్వాహకుల్లో వణుకు పుడుతుందన్నారు. లక్షలు పెట్టుబడి పెట్టి కోట్లు కొల్లగొట్టాలన్న ఉద్దేశంతో వెలసిసిన వెంచర్ల కారణంగా కొనుగోలుదారులు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు అధికంగా ఉంటాయని శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్వని కుమార్ పేర్కొన్నారు. శిరివెళ్ల మేజర్ పంచాయితీ అధికారులు అక్రమ లేఅవుట్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రతి వెంచర్ చట్ట పరిధిలో అనుమతులు కలిగి ఉండాలనేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు ఈవో అశ్వని కుమార్ పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేని అక్రమ లేఅవుట్లు క్రమ బద్ధీకరిస్తే ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది

**హిజ్రాలకు చీరెలు పంపిణి.**

**దివ్యాగుల వద్దకే ఆఫీస్ నుంచి బయటకు వచ్చి వినతులు స్వీకరణ.**

**నంద్యాల ఎంపీ ఆఫీస్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**







**నంద్యాల, ఏప్రిల్ 21 ఆంధ్ర ప్రగతి :**
నా ప్రజలు ఇచ్చిన పదవి, గౌరవం మీకోసమే ఉపయోగిస్థానని, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజల వ్యక్తిగత, సామూహిక సమస్యలు పరిష్కారం చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో స్వయానా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.
ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలు, డిప్యూటేషన్లపై తాత్కాలిక నిషేధం ఉందని, ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే నాకు విన్నవించుకున్న వారికీ న్యాయం జరిగేలా చేస్తానని కొందరు ఉద్యోగులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. ఇటీవల ఆధునికరణ పేరుతో నంద్యాల రైల్వే స్టేషన్ ముందు ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న చిరు వ్యాపారులు మా దుకాణాలు రైల్వే అధికారులు తొలగించడంతో సుమారు 60 కుటుంబాలు వీధి పాలు అయ్యామని, న్యాయం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆశ్రయించారు. వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఆధునీకరణ పేరుతో పేదల కడుపుకొట్టవద్దని, భాదితులకు న్యాయం చేరాలని కోరగా తాత్కాలిక తోపుడుబండ్లు పెట్టుకొని చిరు వ్యాపారం చేసుకునేలా పరిష్కారం ఎంపీ శబరి చూపారు. లోకల్, నాన్ లోకల్ సమస్యపై నంద్యాల హిజ్రాల మధ్య తరచు గొడవలు పడుతున్నామని, మాకు న్యాయం చేయాలని ఎంపీ బైరెడ్డి శబరికి హిజ్రాలు విన్నపం చేయగా తనను కలిసేందుకు వచ్చిన హిజ్రాలకు ఎంపీ శబరి తన చేతులమీదుగా చీరెలు పంపిణి చేసి నంద్యాల డి ఎస్ పి ద్వారా మీ సమస్యకు పరిస్కారం చూపిస్తానని ఎంపీ హామీ ఇవ్వడంతో ఎంపీని హిజ్రాలు దీవించారు.
దివ్యాంగులు మూడు చక్రాల బ్యాటరీ సైకిల్లు కావాలని అడుగగా అవసరమైన మూడు చక్రాల బ్యాటరీ సైకిళ్లు ఎంపీ నిధులు విడుదల చేస్తున్నట్లు, అలాగే ఎంపీ ఆఫీస్ లోకి రాలేని రెండు కాళ్ళు లేని నంద్యాల శ్రీదేవి అను దివ్యాంగురాలు వద్దకే ఎంపీ శబరి ఆఫీస్ నుంచి బయటకు వచ్చి ఆటోలోనే ఉన్న ఆమె యోగక్షేమాలు అడిగి వెంటనే రెండు కాళ్లకు అవసరమైన రోబోటేక్ కాళు ళ అమర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ శబరి హామీ ఇచ్చారు. పార్లమెంట్ పరిధిలోనీ ఏడు అసెంబ్లీ నియోజకవర్గంల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు సాయంత్రం వరకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకొని కొన్ని ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారులతో పరిష్కరించారు. మరికొన్ని దసల వారిగా పరిష్కారం చూపుతానని ఎంపీ శబరి హామీ ఇచ్చారు.
సిపిఐ జిల్లా నాయకులు రైల్వే సమస్యపై ఎంపీ శబరికి వినతి పత్రం అందించగా. ఎస్ సి వర్గీకరణ సాధించేందుకు కృషి చేసిన ఉమ్మడి ప్రభుత్వంకు కృతజ్ఞతలుగా ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతులమీదుగా ఎంపీ ఆఫీస్ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:**
మాదిగల ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీని ప్రారంభించి ఎన్.డీ.ఏ. కూటమినేతలకు ,మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి రాష్ట్ర కమిటీ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్
భారతదేశంలోనే మొట్టమొదటిసారి ఎస్సీ వర్గీకరణ చేసి దళితుల్లోని 59 కులాలకు సమాన రిజర్వేషన్ పంపిణీ చేసిన గౌరవ చంద్రబాబు నాయుడు అది సుప్రీంకోర్టులో గతంలో తాత్కాలిక అధ్యక్షులు ఏర్పడి ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో సుప్రీంకోర్టులో తిరిగి న్యాయమైన ఎస్సీ కులాల రిజర్వేషన్ల వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యము అందుకు ప్రధాని నరేంద్ర మోడీ సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తరపున వర్గీకరణ చేయాలని చేసిన సిఫార్సులను అందుకు అనుగుణంగా సుప్రీంకోర్టు వర్గీకరణ న్యాయము అని ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడగానే ఒక్క సంవత్సరం గడవకముందే వేణు వెంటనే వర్గీకరణ చేసి ఎస్సీలలోని 59 కులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం సమాన వాటా పంపిణీ చేసిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు అలాగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ కు అలాగే మంత్రివర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్ గారికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మరియు ఇతర కూటమినేతలకు వారి చిత్రపటాలకు నంద్యాల బాబు జగ్జీవన్ విగ్రహం దగ్గర పాలాభిషేకం ఏర్పాటు చేసి నా ఎమ్మార్పీఎస్ నాయకులు అందుకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ హాజరై ఆ పాలాభిషేకము ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి చేయడం జరిగింది తర్వాత బైక్ ర్యాలీలను కూడా ఆయన పెద్ద ఎత్తున ప్రారంభించడం జరిగింది అనంతరం మాదిగ పల్లెలో వర్గీకరణ విజయోత్సవ సంబరాలు జరుపుకుంటూ పెద్ద ఎత్తున భోజన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం గౌరవ అందేలా పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి కార్యాలయంలో వర్గీకరణ విజయోత్సవ సంబరాలు భాగంగా ఎంపీ గారి చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు బుచ్చల నరసింహులు మాదిగ., మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేష్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గంగాధర శెట్టి, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పెద్దమనయ మాదిగ, కడియాల జయరాముడు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు బాల నరసింహులు మాదిగ, పూల వెంకట సుబ్బన్న మాదిగ, కేపీ ఓబులేసు మాదిగ, మేకల దస్తగిరి మాదిగ, రామాంజనేయులు మాదిగ, నాగేశ్వరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దెబ్బల సురేంద్ర మాదిగ, బోడెమ్మరూరు రాజు మాదిగ, ద్వారకొండ నరసింహులు మాదిగ, సోషల్ మీడియా నాయకులు వంశీ మాదిగ ,సురేంద్ర మాదిగ, బాలు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ టౌన్ నాయకులు బన్ని మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# భూమి పరిరక్షణపై అవగాహనఅవసరం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఏప్రిల్ 22 న వరల్డ్ ఎర్త్ డే సందర్బంగా**



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త, డోన్.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 21:** 1970లో మొదలైన ఆధునిక పర్యావరణ విప్లవం పురస్కరించుకొని ఏప్రిల్ 22న వరల్డ్ ఎర్త్ డే జరుపుతున్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పెర్కోన్నారు. సమస్త జీవకోటి భారాన్ని మోసేది ఈ పుడమి తల్లి. ఇది అందరికి తెలిసిన విషయమే అయినా ఓ వైపు కాలుష్యం పెరుగుతున్నా అవేం పట్టించుకోకుండా మనిషి అవసరాల కోసం ఇష్టం వచ్చినట్లుగా సహజ వనరులను తగ్గించి.. ఇప్పుడు ప్రాణ వాయువు కోసం అల్లాడుతున్నాము. భూమాతను నిలువునా దహించి వేస్తున్నాయి. తాగే నీరు పీల్చే గాలి నివసించే నే ఇలా పంచభూతాలు కాలుష్యంలో చిక్కుకున్నాయి. మానవ ఆరోగ్యంపై పర్యావరణ క్షీణత యొక్క ప్రభావాల గురించి అవగాహన పెంచుకుంటూ భుమాతను కాపాడుతూ ప్రకృతిలో శాంతిని నెలకొల్పడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మన భూగోళాన్ని కాపాడుకోవడం కోసం చర్యలు చేపడదాం. వాహానాల వాడకం తగ్గించాలి. అనవసర విద్యుత్ వాడకాన్ని తగ్గించాలి. అడవులను నాశనం చేయకుండా చెట్లను పెంచాలి. మహ వృక్షాలను కాపాడుకోవాలి. భూమికి హాని చేసే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలి. పర్యావరణ సానుకూల ఉత్పత్తులను ఉపయోగించాలి. ఇంటి పరిసరాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి, సాధ్యమైనంత వరకూ రీసైక్లింగ్‌కు అవకాశం ఉండే వస్తువులనే ఉపయోగించాలి. మన ఇంట్లో, చుట్టు పక్కల పరిసరాల్లో భూగోళ పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా మన భూమిని మనమే కాపాడుకోవచ్చని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోండి.

**-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు** ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
వాట్సప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ఏపీ ప్రభుత్వం వాట్సాప్ సేవలు" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి అందచేస్తున్న వివిధ పౌర సేవలు మరింత చేరువ చేసే క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ ను "9552300009" నెంబర్ ద్వారా తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెల 15వ తేది నుండి ఇంటివద్ద నుంచే పౌరసేవలు %-% "మనమిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభం అయ్యాయన్నారు.. ఈ వేదిక ద్వారా ప్రజలు ప ధృవపత్రాలు, లైసెన్సులు, పన్నుల చెల్లింపులు, బిల్లులు, దేవాలయ దర్శనాలు, పరీక్ష ఫలితాలు వంటి 250 కి పైగా సేవలను పొందవచ్చునన్నారు.. అవినీతికి తావు లేకుండా వేగంగా సేవలు అందించేందుకు ఇది మరో ప్రగతిశీల చర్యగా నేటి సుపరిపాలనలో నిలవనుందన్నారు. వాట్సాప్ మెసేజ్ మాత్రమే కాదు, వాయిస్ మెసేజ్ ద్వారా కూడా సేవలు అందే విధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా మెచ్చుకోదగిన విధంగా వ్యవస్థ రూపొందించబడిందన్నారు. స్మార్ట్‌ఫోన్ లేని వారి కోసం ఎస్ఎంఎస్ ద్వారా సేవలు పొందే అవకాశాలు కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నాయన్నారు.. ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా అన్ని శాఖల డేటాను అనుసంధానిస్తూ, ప్రతి పౌరుడి సమాచారం ఆధారంగా సేవలను అందించనున్నారన్నారు. కివ్?ఆర్? కోడ్ ద్వారా ధృవపత్రాల నిజనిజాలను గుర్తించే సదుపాయం కూడా ఈ వేదికలో ఉంటుందన్నారు. ప్రస్తుతం మనమిత్ర తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అందుబాటులో ఉంది. త్వరలో మరిన్ని భాషల్లో సేవలు పొందేలా చర్యలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

## రసాయనాలతో మాగేస్తున్న పండ్లు..!




**-ఒక్కరోజులోనే బూజు పడుతున్న పండ్లు.**

**-కరుబుజా,మామిడి,అరటి,బొప్పాయి పండ్లు తింటే ఆరోగ్యం బాగుంటుందా.**

**-ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్న పండ్ల వ్యాపారులు.**

**-చోద్యం చూస్తున్న అధికారులు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:**
పండ్లు,కూరగాయలు ఎంతో శక్తిని ఇస్తాయని అంటారు. ప్రస్తుతం పండ్లు తింటే అనారోగ్యాలు ఖాయమని తెలుస్తోంది. వేసవి కాలంలో వేసవి తాపాన్ని తట్టుకోవాలంటే తాజా పండ్లు,పండ్లరసాలు తీసుకోవాలని వైద్యులు,ప్రభుత్వం సూచిస్తుంది. ఆరోగ్యం కంటే డబ్బు ఎక్కువ కాదని అధిక ధరలు పండ్లు ఉన్నా ఆరోగ్యం కోసం లెక్కచేయకుండా పండ్లు కొనుగోలు చేస్తున్నారు. రసాయనాలతో మోగించిన పండ్లు అని తెలియక ఫ్రెష్ గా కనిపిస్తుండటంతో ప్రజలు పండ్లు కొనుగోలు చేసి వాటి నిజస్వరూపం తెలియక అనారోగ్యాల పాలవుతున్నారు. వివిధ రకాల పండ్లు పక్వానికి రాకముందే పండ్ల వ్యాపారులు కోల్డ్ స్టోరేజీలో రసాయనాలు కలుపుతూ పక్వానికి రాకపోయినా పండ్లు త్వరత గతిన మాగే విధంగా చేస్తుండడంతో కొనుగోలు చేసిన రెండురోజులకే బూజు పట్టడంతో అంత ధర పెట్టీ కొనుగోలు చేసినా బూజు పట్టిన పండ్లను చెత్తబుట్టలో వేస్తున్నారు. ప్రతి ఏటా వేసవికాలం ఇలా పండ్ల వ్యాపారులు రసాయనాలతో పండ్లను మాగేస్తున్నా సంబంధిత అధికారులకు హస్త వాసి బాగా ముట్టచెప్పడంతో తూ, తూ మంత్రంగా తనికీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణ పరిసరాల్లో అరటి,కరుబూజా,మామిడి,బొప్పాయి,కలింగర పండ్ల తోటలు అధికంగా ఉన్నాయి. పండ్ల వ్యాపారుల పోటీ అధికం కావడంతో పక్వానికి రాకముందే రైతుల వద్ద వివిధ రకాల పండ్లను కొనుగోలు చేస్తున్నారు. చెట్టు నుంచి కోసిన పండ్లు ఎక్కువ రోజులు ఉండకపోవడం,కొనుగోలు చేసిన పండ్లను వెంటనే విక్రయించాలని కొందరు పండ్ల వ్యాపారులు కోల్డ్ స్టోరేజుల్లో రసాయనాలు కలుపుతూ పండ్లు పక్వానికి వచ్చేవిధంగా చేస్తున్నారు. హోల్ సేల్ వ్యాపారుల నుంచి రిటైల్ వ్యాపారులు పండ్లను కొనుగోలు చేసి వివిధ ప్రాంతాల్లో వ్యాపారాలు చేస్తున్నారు. వేసవి కాలం అంటేనే ప్రజలు అధికంగా మామిడి, కురుబూజా,కలింగర(వాటర్ మిలాన్) పండ్లను ఇష్టపడతారు. సీజన్ ప్రారంభంలో కొత్తగా వచ్చిన పండ్లను రుచిచూడాలని ధరలు ఎక్కువగా ఉన్నా ప్రజలు కొనుగోలు చేస్తారు. ఆశగా ప్రజలు కొనుగోలు చేసిన పండ్లు మొదటి రోజు వాటి రుచిని ఆస్వాదిస్తారు. మరుసటి రోజు పండ్ల నిజస్వరూపం బయటపడుతుంది. కొన్నవారిని ఏమి అనలేక,రసాయనాలు లేని పండ్లు దొరకక ఏరోజుకు సరిపోయే పండ్లను కొనుగోలు చేస్తున్నారు. పంటల్లో అధికంగా ఎరువులు వాడుకం ఒక వైపు,పండిన పండ్లు పక్వానికి రాకముందే రసాయనాలతో పక్వానికి వచ్చే విధంగా చేయడంతో అవేవి తెలియని ప్రజలు ఆరోగ్యం కోసం పండ్లు తిని అనారోగ్యాల పాలవుతున్నారు. సంబంధించిన అధికారులు ఇప్పటికైనా రసాయనాలు తో పండ్లను పక్వానికి తీసుకొచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.







ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:
కూటమినేతలకు ,మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ భారతదేశంలోనే మొట్టమొదటిసారి ఎస్సీ వర్గీకరణ చేసి దళితుల్లోని 59 కులాలకు సమాన రిజర్వేషన్ పంపిణీ చేసిన చంద్రబాబు నాయుడు అది సుప్రీంకోర్టులో గతంలో తాత్కాలిక అధ్యక్షులు ఏర్పడి ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో సుప్రీంకోర్టులో తిరిగి న్యాయమైన ఎస్సీ కులాల రిజర్వేషన్ల వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యము అందుకు ప్రధాని నరేంద్ర మోడీ సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తరపున వర్గీకరణ చేయాలని చేసిన సిఫార్సులను అందుకు అనుగుణంగా సుప్రీంకోర్టు వర్గీకరణ న్యాయము అని ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడగానే ఒక్క సంవత్సరం గడవకముందే వేణు వెంటనే వర్గీకరణ చేసి ఎస్సీలలోని 59 కులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం సమాన వాటా పంపిణీ చేసిన నేపథ్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ కు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు అలాగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ కు అలాగే మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్ కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మరియు ఇతర కూటమినేతలకు వారి చిత్రపటాలకు నంద్యాల బాబు జగ్జీవన్ విగ్రహం దగ్గర పాలాభిషేకం ఏర్పాటు చేసి నా ఎమ్మార్పీఎస్ నాయకులు అందుకు ముఖ్య అతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై ఆ పాలాభిషేకము ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి చేయడం జరిగింది తర్వాత బైక్ ర్యాలీలను కూడా ఆయన పెద్ద ఎత్తున ప్రారంభించడం జరిగింది అనంతరం మాదిగ పల్లెలో వర్గీకరణ విజయోత్సవ సంబరాలు జరుపుకుంటూ పెద్ద ఎత్తున భోజన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు బుచ్చల నరసింహులు మాదిగ., మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేష్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గంగాధర శెట్టి, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పెద్దమనయ మాదిగ, కడియాల జయరాముడు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు బాల నరసింహులు మాదిగ, పూల వెంకట సుబ్బన్న మాదిగ, కేపీ ఓబులేసు మాదిగ, మేకల దస్తగిరి మాదిగ, రామాంజనేయులు మాదిగ, నాగేశ్వరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దెబ్బల సురేంద్ర మాదిగ, బోడెమ్మరూరు రాజు మాదిగ, ద్వారకొండ నరసింహులు మాదిగ, సోషల్ మీడియా నాయకులు వంశీ మాదిగ ,సురేంద్ర మాదిగ, బాలు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ టౌన్ నాయకులు బన్ని మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కొండపేట రేణుక ఎల్లమాంబేశ్వరీ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం.

-టెన్త్ క్లాసు ఇంటర్ ఫస్టియర్ ఇంటర్ సెకండియర్ పాసైన విద్యార్థుల కుటుంబాలకు.

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏఈ నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో.



ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 21:
సోమవారం రోజు డోన్ పట్టణంలోని ముక్తేశ్వరాలయంలో విలేకరుల సమావేశం నందు ఏఈ నాగరాజు మాట్లాడుతూ డోన్ తాలూకా నందు పదవ తరగతి ఇంటర్ ఫస్టియర్ ఇంటర్ సెకండియర్ పాస్ అయిన విద్యార్థుల అందరికీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ద్వారా అభినందనలు తెలియజేస్తూ పాసైన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో కలసి బుధవారం రోజు కొండపేటలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమాంబేశ్వరి జ్యోతి లింగేశ్వర స్వామి దేవస్థానం నందు దాతల సహకారంతో అఖండ అన్నదాన కార్యక్రమమును ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి వచ్చే వారికి రవాణా వసతి సదుపాయాలను దేవస్థానం ఆధ్వర్యంలో అందజేస్తామని అదేవిధంగా బుధవారం రోజు పదవ తరగతి రిజల్ట్స్ వస్తున్నాయని వారందరూ మంచి మార్కులతో పాస్ అవుతున్నారని ఫెయిల్ అయిన వారు ఎవరు ఎటువంటి మానసిక ఆందోళనకు గురి కాకూడదని తిరిగి అందరూ కట్టుకొని పాస్ అవుతారని ఫెయిల్ అయిన విద్యార్థులు అందరూ కూడా అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ఏఈ నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం నాయకులు వెంకట్రాంపల్లి రామాంజనేయులు ప్రధానం అర్చకులు శ్రీ మల్లికార్జున స్వామి బీసీ సంక్షేమ సంఘం తాలూకా కన్వీనర్ జయ మనోజ్ కుమార్ కోటకొండ చిన్న మద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

## 12 గంటలకు విడుదల చేయనున్న భట్టి

హైదరాబాద్,,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :తెలంగాణలో ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ఫలితాలను సీజీజీ ప్రాసెస్ చేసింది.. వాళ్ళకి వారం రోజుల టైమ్ కావాలని అడిగారు ఇచ్చాము.. 2 గంటల తర్వాత ఫలితాలు వెబ్ సైట్ లో అందుబాటు-లో ఉంటాయి.. సర్వర్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం.. 60 లక్షల జవాబు పత్రాలను కరెక్షన్ చేయడం జరిగింది.. పేపర్ కరెక్షన్ ప్రక్రియలో 18 వేల 500 మంది టీచర్లు పాల్గొన్నారు.. పారదర్శకత కోసం అన్ని సెంటర్ లలో సీసీ కెమెరాలు పెట్టాము.. ఆన్సర్ స్క్రిప్టులను రాండమ్ గా చెక్ చేసాము.. పరీక్ష ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు- రాకుండా లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం..విద్యార్థులకు అనుమానాలు ఉంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చు అని తెలిపారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ షశి.-గగ.గు. లేదా స।షషె.-గగ.గు. లో అందుబాటులో ఉండనున్నాయి. ఎన్టీవీ విద్యార్థుల కోసం ఇంటర్ ఫలితాలను అందిస్తోంది.. కింద చూయించిన లింక్‌ను క్లిక్ చేసి.. మీ హాల్‌టికెట్ నంబర్ -టైప్ చేస్తే చాలు.. ఇట్టే ఇంటర్ ఫస్టియర్‌తో పాటు-.. ఇంటర్ సెకండియర్ ఫలితాలను చూసుకోవచ్చని అన్నారు.

# శ్రీవారి కానుకుల వేలం ప్రకటన విడుదల చేసిన టిటిడి

తిరుమల,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి : శ్రీవారి ఆలయం భక్తులకు గుడ్ న్యూస్ చెప్పింది. స్వామివారి కానుకలను భక్తులు దక్కించుకునే అవకాశాన్ని కల్పించింది. హుండీ ద్వారా భక్తులు సమర్పించిన కానుకలను ఈ-వేలం వేయనున్నట్లు- ప్రకటించింది. స్వామివారి కానుకలు కావాలనుకునేవారు వేలంలో పాల్గొనాల్సి ఉంటుంది.తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచీలను వేలం వేయనున్నట్లు- సోమవారం ప్రకటన విడుదల చేశారు టీటీడీ అధికారులు. మే 1, 2వ తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఇ-వేలం వేయనున్నారు. ఇందులో -టైటాన్, సిటిజన్, సొనాట, రాగా, -టైమ్స్, -టైమెక్స్ తో పాటు- ఇతర కంపెనీల స్మార్ట్ వాచీలున్నాయి.ఈ-వేలంలో భాగంగా కొత్త వాచ్ లు, ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 62 లాట్లు- ఉంచారు అధికారులు. ?ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం (వేలములు) నంబరుకు కార్యాలయ వేళల్లో ఫోన్ చేసి సంప్రదించగలరు. అదేవిధంగా టీటీడీ లేదా ప్రభుత్వ వెబ్‌సైట్‌ల ద్వారా వేలంలో పాల్గొనవచ్చు.

# ఏపీ, తెలంగాణ హైకోర్టుల జడ్జీల బదిలీ

ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.

# అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి జగన్‌ను ఆహ్వానిస్తాం: మంత్రి నారాయణ



విజయవాడ,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనుల పునఃప్రారంభం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమమని, ప్రోటోకాల్ అనుసరించి జగన్‌ను కూడా ఆహ్వానిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.విలేకరులతో మాట్లాడుతూ మంత్రి నారాయణ ఈ విషయాన్ని వెల్లడించారు. అమరావతి పనులను పునఃప్రారంభించే కార్యక్రమాన్ని ప్రభుత్వమే నిర్వహిస్తుందని, అందువల్ల ప్రతి నాయకుడికి ఆహ్వానం పంపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆహ్వానం వ్యక్తిగతంగా ఉంటుందా లేక అధికారికంగా సమాచారం అందిస్తారా అన్న ప్రశ్నకు, ప్రోటోకాల్ నియమావళిని అనుసరించి ఆహ్వాన ప్రక్రియ ఉంటుందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు.గతంలో 2015లో అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించినప్పటికీ, ఆయన ఆ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి విషయంలో భిన్నమైన వైఖరిని అవలంబించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించడంతో పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి ప్రాధాన్యత ఏర్పడింది.

# డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫ్రెండ్ కార్యక్రమం.

-అసిస్టెంట్ కమిషనర్ ,వెంకట దాస్.-స్వయం సహాయక సంఘాలకు యోగ్యమైన సూత్రాలు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:**
నంద్యాల పట్టణం మున్సిపాలిటీ పరిధిలో, మెప్మా కార్యాలయం నందు 21 ఏప్రిల్ న, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్డ్ వారి ఆధ్వర్యంలో, అన్ క్లైమేడ్ డిపాజిట్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్, సిటీ మిషన్ మేనేజర్ శోభశ్రీ ,సమస్త ప్రోగ్రాం మేనేజర్ భగీరథ , కేడీసీసీ ఫైనాన్స్ లిటరసీ కౌన్సిలర్ బసవరాజు ,ఏపీవో బీ వి భాస్కర్ రెడ్డి ,సూపర్వైజర్ ఎస్ శ్రీనివాసులు ,మరియు రిసోర్స్ పర్సన్స్ కొమ్ముపాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ , ఖాతాదారులు డిపాజిటర్స్ నామినీల విషయంలో జాగ్రత్తలు వహించాలని, జాయింట్ అకౌంటు నామినీల పేర్లు విషయంలో, ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించాలని, ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నలుగురు నామినీలను పెట్టుకోవచ్చని, పర్సంటేజ్ కూడా నిర్ణయించుకోవచ్చని, లేదా నెంబర్ వన్ ,నెంబర్ టు, నామినీళ్లని సీరియల్ కూడా కేటాయించుకోవచ్చని, వీటి విషయంలో ఖాతా వ్రాయుట ప్రత్యేకమైన దృష్టితో చూడాలని గుర్తు చేశారు. శోభ శ్రీ మాట్లాడుతూ, ఆర్పీలు గ్రూపులు ఏర్పాటు చేయడంతో పాటు, ఖాతా బుక్కులు రాయడంలోని, లోన్లు ఇప్పించడంలోని, లోన్లు కట్టించడంలోని ,కౌన్సిలింగ్ చేస్తూ ఆర్థిక సౌలభ్యాన్ని పెంచడం కొరకు పాటుపడాలని గుర్తు చేశారు. రిసోర్స్ పర్సన్స్ కొమ్ముపాలెం శ్రీనివాస్ ,వెంకటేష్ మాట్లాడుతూ ,స్వయం సహాయక సంఘాలలో, అన్ని ఆర్థిక, అర్థికేతర లావాదేవీలు, పారదర్శకంగా ఉన్నప్పుడు. సభ్యులలో నమ్మకం, విశ్వాసం, ధైర్యం పెరుగుతుంది. ఖాతా పుస్తకాలు, సభ్యుల నమోదు చిట్టా ,మినిట్ బుక్ ,హాజరు పట్టి, నగదు ఖాతా మొదలగు వి. నిర్వహిస్తూ, లావాదేవీలు సక్రమంగా నమోదు చేయవలెను. ఖాతా ప్రయోజనాలు, సంఘం తీసుకున్న నిర్ణయాలు ఖాతా వ్రాయడం వల్ల ,సంఘం యొక్క ఆర్థిక స్థితి( సభ్యులు చేసిన పొదుపు, రుణాలు, హాజరు, సంఘం యొక్క నిధి, తిరిగి చెల్లింపు శాతం మొదలైన విషయాలు )అంచనా వేయవచ్చు. సభ్యులలో సఖ్యత, నమ్మకం పెరుగుతుంది. సంఘం యొక్క ఆర్థిక స్థితి మెరుగయ్, సమస్థ అభివృద్ధి చెందుతుంది .సంఘం, వారి పనితీరు పర్యవేక్షించవచ్చు. బుక్ కీపింగ్ బాగున్నచో ,బయటి నిధులు( బ్యాంక్ , ఇతర సంస్థల నుండి రుణాలు) సులభంగా పొందవచ్చు .చక్కని బుక్ కీపింగ్ వల్ల ,ఆర్థిక లావాదీవీలలో పారదర్శకత పెరిగి సంఘం పటిష్టం ,సుస్థిరం కావడానికి దోహదమవుతుంది. ప్రజాసంస్థలలో సంఘం యొక్క గుర్తింపు పెరుగుతుంది . బుక్ కీపింగ్ ద్వారా, సంఘం యొక్క పనితీరు అంచనా వేయవచ్చు. సభ్యుల అవసరాల ప్రాధాన్యత ఆధారంగా ఈ రుణాలు ఈయవచ్చు .ఉమ్మడి నిధి నిర్వహణ చేయడం వల్ల సభ్యుల పరస్పర ఆర్థిక అవసరాల నెరవేరడమేగాక, ఆర్థిక నిర్వహణలో, వారు నైపుణ్యం సంపాదిస్తారు. సభ్యులకు రుణం కల్పించిన అనుభవంతో, వడ్డీ రేట్లు నిర్ణయించటం, రుణ కాల పరిమితులు నిర్ణయించటం, రుణాలు వసూలు మొదలైన విషయాలలో పరిజ్ఞానం మెరుగవుతుంది. రుణం యొక్క వినియోగం, రుణం మొత్తం. వడ్డీ రేట్, తిరిగి చెల్లించే కాలక్రమం మొదలగున్నవి సభ్యులు నిర్ణయిస్తారు. సకాలంలో తిరిగి చెల్లింపులు ,రుణాలు ఇవ్వడం, తీసుకోవడం ముఖ్యంగా, నమ్మకం మీద, వ్యక్తి యొక్క ఆర్థిక స్తోమత మీద ఆధారపడి ఉంటుంది. వాయిదాలు సకాలంలో తిరిగి చెల్లించడం ,ఋణ గ్రహీత బాధ్యత, వాయిదాలు ఆలస్యంగా చెల్లించవలన ఎక్కువ వడ్డీ చెల్లించవలసి వస్తుంది .ఇంతేకాక పరపతి చరిత్ర దిగజారి ,పరపతి మూల్యాంకం( క్రెడిట్ స్కోర్) తగ్గడం కారణంగా ,భవిష్యత్తులో రుణం పొందడం కష్టమవుతుంది. క్రెడీట్ స్కోర్ అనగా, పరపతి సమాచార సంస్థలు, గణాంకాల ద్వారా ఒక వ్యక్తి ఆర్థిక స్తోమత లెక్కించగా వచ్చిన సంఖ్య. దీని ఆధారంగా, బ్యాంకులు ,ఒక వ్యక్తి రుణం తిరిగి చెల్లించగలడా,.. లేదా అంచనా వేస్తారు .క్రెడిట్ స్కోర్ ,పరపతి చరిత్ర మీద ఆధారపడి ఉంటుంది. ఈ సంఖ్య 300 నుండి 900 మధ్య ఉంటుంది .సంఖ్య ఎంత హెచ్చుగా ఉంటే, వారి ఆర్థిక స్తోమత అంత చక్కగా ఉన్నట్లు భావించబడుతుంది. గ్రూప్ ద్వారా అన్క్లైమ్బ్ డిపాజిట్స్, పొదుగులపైన, ఖాతాల పైన, ఇన్సూరెన్స్ పైన, చర్చ తో ముగించారు.

# డీఎస్సీ పరీక్షకు కనీసం 60- 90 రోజులు సమయం ఇవ్వాలి.

-జిల్లా అభ్యర్థులంతా ఒకే పేపర్ రాసే లాగా చర్యలు చేపట్టాలి. - ఎస్. శివ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి, నంద్యాల.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 21:**
రాష్ట్ర ప్రభుత్వం 16,347 ఉద్యోగాలకు అనేక ఉద్యమాలు పోరాటాల ఫలితంగా ఈరోజు నోటిఫికేషన్ ఇవ్వడన్నీ డివైఎఫ్ఐ జిల్లా కమిటీగా స్వాగతిస్తున్నాము. అని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ డివైఎఫ్ఐ పట్టణ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. నోటిఫికేషన్ లో ఉన్న అభ్యంతరాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా డీఎస్సీ అనగానే రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న అన్ని పాఠ్య పుస్తకాలను అధ్యయనం చేయాల్సి ఉంటుంది. చాలా ఎక్కువ సిలబస్ తో కూడుకున్నది కావున ఎంత బాగా చదివిన వారైనా ఒక్కసారైనా పూర్తిస్థాయిలో రివిజన్ చేయాలి అంటే కనీసం 60 నుండి 90 రోజులు సమయం పడుతుందని తెలిపారు. ప్రభుత్వం పది నెలల నుండి నానబెట్టి నానబెట్టి కనీసం ప్రిఫర్ అయ్యే సమయాన్ని ఇవ్వకుండా పరీక్ష నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు? అలాగే 2018 డిఎస్సీ పరీక్షలో బాగా చదివిన వారికి కాకుండా కేవలం రెండు రోజులు పరీక్ష రాసిన వారికి మాత్రమే 80 శాతం ఉద్యోగాలు వచ్చాయి. దీనికి ప్రధానమైన కారణం డీఎస్సీ పరీక్షను ఆన్లైన్లో నిర్వహించి నార్మలైజేషన్ చేయడమే అని తెలిపారు. కావున అభ్యర్థులకు ఎవరికి అన్యాయం జరగకుండా ఉండాలి అంటే డీఎస్సీ జిల్లా యూనిట్ గా జరుగుతుంది కాబట్టి ప్రతి జిల్లాకు ఒక రోజును కేటాయించి జిల్లాలోని అభ్యర్థులందరూ ఒకే పరీక్ష పేపర్ రాసే లాగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే గత నోటిఫికేషన్ విడుదల సందర్భంగా అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. ఈ నోటిఫికేషన్ లో దానిపైన పూర్తిస్థాయి స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అనేకమంది నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులు నోటిఫికేషన్ వస్తుందన్న నమ్మకం లేకపోవడం నారా లోకేష్ స్వయానా ఎవరు ఇబ్బంది పడవద్దు నోటిఫికేషన్ తర్వాత కనీసం 90 రోజులు సమయం ఇస్తామని తెలియజేశారు. ప్రభుత్వం ఇస్తున్న డీఎస్సీ కోచింగ్ పూర్తి కావడానికి కూడా సమయం పడుతుంది కాబట్టి ప్రభుత్వం డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ ను కనీసం 60 రోజుల నుండి 90 రోజుల కు పెంచాలని అలాగే అభ్యర్థులు ఎవరూ నష్టపోకుండా ఆఫ్ లైన్ పరీక్ష లేదా ఆన్లైన్ అయితే జిల్లా అభ్యర్థులంతా ఒకే పేపర్ రాసి లాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అభ్యర్థులతో కలిసి ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

# అసలును పోలిన నకిలీ నోట్లు

## అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ



న్యూఢిల్లీ,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీ దారులు అత్యంత పకడబ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు- అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు ప్రజలు కూడా అసలేదో, నకిలీ ఏదో తెలుసుకోలేక కంగారు పడాల్సిన దుస్థితి ఏర్పడింది.

--------------------

# అమెరికా ఉపాధ్యక్షుడి రాకపై వ్యతిరేకత

## రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసనలు

ఏలూరు,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి : అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన వేళ.. ఆయన పర్యటనకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు నిర్వహించారు.. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ వాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో పాల కేంద్రం వద్ద రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికా పాలు వద్దు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగాన్ని నాశనం చేయవద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంకయేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారన్నారని రైతులు మండి పడ్డారు.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పాడి రైతులకు మరణ శాసనం కానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సుంకాలు మరియు మార్కెట్ పరిమితులు తొలగిస్తే భారతదేశానికి అమెరికా పాడి ఉత్పత్తులు మన దేశానికి దిగుమతి అయ్యి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. అమెరికా నుండి చౌ-కై-న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ మొదలైన వాటిని భారతదేశంలోకి డంప్ చేయడానికి, మన మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగుతున్న వాణిజ్య చర్చలు మన వ్యవసాయరంగాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఇది రైతులు కష్టపడి పండించిన పంటల ధరల పతనానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దృఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి వచ్చినప్పటికీ, మన కేంద్ర ప్రభుత్వం లొంగిపోయి అమెరికాకు ఊడిగం చేస్తోందన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన దేశ పర్యటన బహుళజాతి కంపెనీలకు భారీ లాభాలు కట్టబెట్టి, మన దేశ రైతాంగ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. మన దేశ రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో భారత్ ద్వైపాక్షిక స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరారు రైతులు..

----------------------

# తమిళనాట మారుతున్న సమీకరణాలు

## విజయ్ పార్టీ టివికె ఎన్‌డిఎలో చేరుతుందన్న ప్రచారం



చెన్నై,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
తమిళనాట కాలుమోపేందుకు ఇప్పటికే అన్నా డిఎంకెతో జట్టుకట్టిన బిజెపి మరిన్ని అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అక్కడ ఇటీవలేపార్టీ పెట్టిన నటుడు విజయ్‌ను కూడా బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార-ప్రతిపక్షాలు అధికారం కోసం వ్యూహాలు- ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. ఇక నటుడు విజయ్ కొత్త పార్టీ స్థాపించారు. టీవీకే (తమిళగ వెట్రి కళంగం) పార్టీ కూడా ఈసారి ఎన్నికల కదనరంగంలోకి దిగుతోంది. టీ-వీకే అధినేత విజయ్‌పై ఇటీవల అనేక కథనాలు వెలువడుతున్నాయి. సొంతంగా కాకుండా.. మరో పార్టీతో జత కట్టి ఎన్నికల్లోకి దిగుతారని ప్రచారం సాగుతోంది. ఆ దిశగా చర్చలు కూడా సాగుతున్నట్లు ప్రస్తుతం వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. టీ-వీకే.. ఎన్డీఏ కూటమిలో చేరబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల పొత్తులపై డిసెంబర్‌లో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే త్వరలోనే విజయ్ రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టబోతున్నట్లు సమాచారం. ఆ యాత్ర ముగిసిన తర్వాత.. ఏ పార్టీతో ముందుకు వెళ్తారన్నది తెలిసేది అప్పుడేనని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఒకవేళ ఎన్డీఏ కూటమిలో విజయ్ చేరతే.. దానికి విజయ్‌నే నాయకత్వం వహిస్తారని ఆ పార్టీ కార్యదర్శి ఆదవ్ అర్జున్ పేర్కొన్నారు. ఇప్పటికే బీజేపీ-ఏఐడీఎంకే పొత్తు పెట్టుకున్నాయి. ఒకవేళ విజయ్ కూడా కూటమిలో చేరితే.. ఆయనకు కీలక భూమిక పోషించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయనను ముందు పెట్టి.. అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తున్నట్లు- సమాచారం. మరీ.. ఏపీ కూటమి ఫార్ములా.. తమిళనాడులో కూడా వర్క్ అవుట్ అవుతుందో.. లేదో మరిన్ని రోజులు ఆగాల్సిందే. తమిళనాట అడుగు పెట్టాలంటే ఏపి తరహాలో పట్టున్న పార్టీలను కలుపుకుని పోవాలని బిజెపి యోచిస్తోంది. విజయ్ పార్టీతో జతకడితే డిఎంకెకు కూడా చెక్ పెట్టవచ్చని అనుకుంటున్నారు.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

## 8మంది మావోయిస్టుల మృతి

రాంచీఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్-ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు- భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్క్వాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

# ఖజానాను దెబ్బతీస్తున్న ఉచితాలు

## సంక్షేమం పేరుతో ఆర్థిక దివాళా -హెచ్చరికలను పట్టించుకోని పాలకులు




న్యూఢిల్లీ,,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
నగదు బదిలీ పథకాలు ఇప్పుడు దేశాన్ని అప్పుల ఊబిలో నెడుతున్నా.. వాటిపై అజమాయిషీ లేకుండా పోతోంది. పోటీపడి నేతలతంతా నగదు బదిలీ పథకాలను అనుసరిస్తు న్నారు. వాటిని ఇంకా కొనసాగించాలని చూస్తున్నారు. ఇవి ఎత్తేస్తే ఎక్కడ తమ పీఠం కదిలిపోతుందో అన్న భయంలో పేదల జపం చేస్తున్నారు. దేశంలో మరో వందేళ వరకు పేదరికం ఉండాలని కోరుకుం టున్నారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారు. పేర్లు వేరయినా అందరి లక్ష్యం ఓట్లబేరమే అని చెప్పకతప్పదు. ఉచిత పథకాలపై అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు చివాట్లు పెడుతున్నా మార్పు రావడం లేదు. కిలో రూపాయికే బియ్యం, వీటయితే సన్నబియ్యం. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, పుచిత పెన్షన్, ఉచితబీమా, ఉచితం పేరుతో మరెన్నో పథకాలు అమలవుతున్నాయి. ప్రజలు ఉచితాలకు అలవాటు పడి పనులకు వెళ్లడం లేదు. నిరుద్యోగం పెరుగుతోంది. ఇలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలతో ఖాజానాలను ఖాళీ చేస్తున్నాయి. ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతూ ఇదే అభివృద్ధి అని దేశాన్ని మభ్యపెడుతున్నాయి. ప్రత్యేకంగా ఎపిలో డబ్బుల పందేరంతో ఆర్థికంగా దివాళా దిశకు చేరుకుంది. జగన్ హయాంలో పథకాల పేరుతో నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బులు జమచడంతో ఇప్పుడు ఎపిలో వడ్డీలు కట్టలేక చస్తున్నారు. తెలంగాణలో కూడా దుబారాను అరికట్టే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. కిలో రూపాయి బియ్యం పథకం దుబారా ద్వారా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ పథకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలు గొప్పగా చెప్పుకుంటున్నాయి. రైతుబంధులో భూములు ఉన్నా వ్యవసాయం చేయని వారికి కూడా పంపిణీ చేశారు. ఇలాంటి దుబారాను అరికడితే ఖజానాపై భారం తగ్గుతుంది. కానీ ఈ దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఎపిలో అయితే ఇక అభివృద్ధి అన్నది ఏ మాత్రం కనిపించకుండా పోయింది. . దుబరా పథకాలతో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించట్లేదు. ఉచిత పథకాలు ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం తప్పదన్న హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్రాలు ప్రకటిస్తున్న పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ మాత్రం జరగడం లేదు. వ్యవసాయ రుణమాఫీ వంటి ఆర్థికంగా అలివిగాని హామీలు ఆందోళన కలిగిస్తున్నాయి. తెలంగాణ రెవెన్యూ ఆదాయంలో 35 శాతం మేర జనాకర్షక పథకాలకే ఖర్చవుతోందని ఎస్‌బీఐ గతంలో ఓ నివేదికలో పేర్కొంది. ఇది ఎక్కువ కాలం సాధ్యం కాదని.. ఆర్థిక విపత్తుకు కారణమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఒక్క తెలంగాణే కాదు.. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు తమ రెవెన్యూ ఆదాయంలో 5 నుంచి 19 శాతం దాకా ఉచిత,జనాకర్షక పథకాలకే ఖర్చు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల సొంత పన్ను ఆదాయాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఆ ఖర్చు ఏకంగా 63 శాతం దాకా కూడా ఉంటున్నట్టు ఆ నివేదిక స్పష్టం చేసింది. జీఎస్‌డీపీలో నాలుగు శాతానికి పైగా ఆర్థిక లోటుతో.. ఆరు రాష్ట్రాల పరిస్థితి ప్రమాదం అంచున ఉన్నట్టు హెచ్చరించింది. అలాగే.. ఏడు రాష్ట్రాల ఆర్థికలోటు వాటి బ్జడెట్ లక్ష్యాలను మించిపోగా.. 11రాష్ట్రాలు మాత్రం ఆర్థికలోటును బడ్జెట్ లక్ష్యాలకు దిగువన లేదా సమానంగా ఉంచగలిగినట్టు ఎస్‌బీఐ తన నివేదికలో పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, బిహార్ రాష్ట్రాలు బ్జడెట్ అంచనాలకు మించి ఆర్థికలోటును ఎదుర్కొంటున్నట్టు వెల్లడించింది. అదే సమయంలో.. ఏపీ, అసోం, గుజరాత్, హరియాణా, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు జీఎస్‌డీపీ వృద్ధిని.. స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ) కన్నా ఎక్కువగా చూపుతున్నట్టు పేర్కొంది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న గణాంకాల మధ్య తేడాల గురించి ప్రస్తావించింది. ఇలాంటి తేడాలు గతంలోనూ ఉండేవని అభిప్రాయపడింది. కేంద్రం నుంచి వచ్చే జీఎస్టీ ఆదాయం పలు రాష్ట్రాల పన్ను ఆదాయంలో ఐదో వంతు దాకా ఉంటోంది. దాంట్లో అధిక భాగం ఉచితాలకే ఖర్చవుతోంది.

# మృత్యు మార్గంగా మారిన హైవే

## అతి వేగమే కారణంగా ప్రమాదాలు




కర్నూలు,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినప్పుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోదొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. ప్రమాద కారణం ఇదే. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి చేసి ఆ తర్వాత వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

# గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

## ఆరు నెలల ముందే పూర్తి చేసేలా ప్రణాళిక -మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి



రాజమహేంద్రవరం,ఏప్రిల్ 21ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని అన్నారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారు.. కానీ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నాం అని వెల్లడించారు నిమ్మల రామానాయుడు.. ఇక, డయాఫ్రమ్ వాల్ పై అవగాహన లేకుండా వైసీపీలో ఇరిగేషన్ మంత్రులు మాట్లాడారు.. ముఖ్యమంత్రిగా జగన్ ఏనాడు పోలవరం ప్రాజెక్టుపై ధ్యస పెట్టలేదని విమర్శించారు. 1200 కోట్లతో పోలవరం ఎడమ కాలువ పూర్తి చేస్తున్నాం.. ఈ వేసవిలో కాల్వల మరమ్మతుల కోసం 366 కోట్ల రూపాయలు కేటాయించామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు .. సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. జగన్ ఇరిగేషన్ శాఖలోనే రూ.18వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని, గత ప్రభుత్వం లష్కర్లకు ఏడాది జీతాలు బకాయిలు పెడితే.. కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. అసలు ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైకాపా నేతలకు తెలియదు. దానిపై వారికి అవగాహన కూడా లేదు. గతంలో చంద్రబాబు రూ.430 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ విధ్వంసం చేశాడు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఏప్రిల్ 20 నాటికి 202 మీటర్లకుపైగా వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశాం. ఏప్రిల్ 30 కల్లా మూడో కట్టర్ అందుబాటు-లోకి వస్తుంది. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాఫర్ డ్యామ్‌ను బలోపేతం చేయడానికి బట్రస్ డ్యామ్ మే నెలకల్లా పూర్తి చేస్తాం. డయాఫ్రమ్ వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా.. సమాంతరంగా గ్యాప్-1 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణాన్ని ఏప్రిల్‌లో మొదలుపెట్టాం. గ్యాప్-2 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు ఈ ఏడాది నవంబర్ 30లోగా మొదలుపెట్టేలా సీఎం చంద్రబాబు ప్రణాళికను అమలు చేస్తామని మంత్రి నిమ్మల తెలిపారు.

# సాకర్ స్టార్ మెస్సీ నుంచి మోహన్ లాల్ కు అపురూపమైన కానుక





ప్రముఖ నటుడు మోహన్ లాల్ తన అభిమాన ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనల్ మెస్సీ నుంచి ప్రత్యేక కానుక అందుకున్నారు. మెస్సీ సంతకం చేసిన జెర్సీని అందుకున్నట్లు ‘ఎక్స్’ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న క్షణం తన హృదయం ఆనందంతో నిండిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఈ కానుకను తాను జీవితాంతం పదిలపరచుకుంటానని మోహన్ లాల్ తెలిపారు. “ఇలాంటి మధుర క్షణాలు జీవితాంతం మనతోనే ఉంటాయి. వీటిని నేను ఆస్వాదిస్తున్నా. జెర్సీపై మెస్సీ నా పేరును రాసి పంపారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న సమయంలో మెస్సీ సంతకం ఉన్న జెర్సీ చూసి నా హృదయం ఆనందంతో నిండిపోయింది. క్రీడాకారుడిగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఆయన్ని ఎంతో అభిమానించే నాలాంటి వ్యక్తికి ఇది ఎంతో ప్రత్యేకం. నా స్నేహితులు రాజీవ్, రాజేశ్ వల్లే ఇది సాధ్యమైంది. వారికి నా ధన్యవాదాలు” అని రాసుకొచ్చారు.

# అందుకే హిట్3 చేశా



%కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి పేరు తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి ప్రస్తుతం టాలీవుడ్ లోకి ఎంటరై ఇక్కడ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోంది. హిట్3 సినిమాతో శ్రీనిధి తెలుగు ప్రేక్షకులకు పరిచయం కానుంది. నాని హీరోగా తెరకెక్కుతున్న హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించింది. %హిట్ యూనివర్స్ లో భాగంగా శైలేష్ కొలను ఇప్పటికే రెండు సినిమాలు తీసి ఆ రెండు సినిమాలతో మంచి హిట్స్ అందుకున్నాడు. ఇప్పుడు మూడో సినిమాను నాని హీరోగా చేస్తున్నాడు. ఆ సినిమాలో శ్రీనిధి శెట్టి నానికి జోడీగా కనిపించనుంది. భారీ అంచనాలతో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొనగా హిట్3 మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.ప్రమోషన్స్ లో భాగంగా శ్రీనిధి శెట్టి పలు ఇంటర్వ్యూల్లో పాల్గొని ఆసక్తికర విషయాలను వెల్లడిస్తోంది. ఈ సందర్భంగా అసలు తాను హిట్3 సినిమా చేయడానికి గల కారణాన్ని తెలిపింది. హిట్3 స్క్రిప్ట్ తన వద్దకు వెళ్లగానే అస్సలు ఏ మాత్రం ఆలోచించకుండా ఓకే చేశానని, నాని అంటే ఓ బ్రాండ్ అని, ఆయన సినిమాల్లో నటించే ఛాన్స్ వచ్చినప్పుడు ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా వెంటనే ఒప్పుకోవాలని నానికి నెక్స్ట్ లెవెల్ ఎలివేషన్స్ ఇచ్చింది శ్రీనిధి.హిట్3లో శ్రీనిధి, నాని భార్య పాత్రలో కనిపించనుంది. అయితే ఇప్పటివరకు తన పాత్రకు సంబంధించిన వివరాలేమీ పెద్దగా బయటకు రాలేదని, సినిమాలో తనది ఎంతో స్ట్రాంగ్ క్యారెక్టర్ అని, ఈ సినిమా చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని శ్రీనిధి శెట్టి తెలిపింది. అర్జున్ సర్కార్ గా నాని తన కెరీర్లోనే మొదటిసారి పోలీస్ గా కనిపించనున్నాడు.ఆల్రెడీ హిట్3 పై మంచి బజ్ నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఓవర్సీస్ లో హిట్3 ప్రీ సేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా, టికెట్లు బాగా అమ్ముడయ్యాయి. ఒక్క రోజులోనే హిట్3 75 వేల డాలర్లు కలెక్ట్ చేయడం చూస్తుంటే సినిమా తక్కువ టైమ్ లోనే వన్ మిలియన్ డాలర్ల క్లబ్ లో చేరడం ఖాయమనిపిస్తోంది. ఇప్పటికే నాని ఖాతాలో ఎన్నో వన్ మిలియన్ డాలర్ సినిమాలున్న విషయం తెలిసిందే. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో వరుస హిట్లు అందుకున్న నాని ఈ సినిమాతో కూడా హిట్ అందుకుని తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేస్తాడేమో చూడాలి.

## సముద్రంతో నీల్ ‘డ్రాగన్’..

# డేంజరస్ ఎలివేషన్స్!



కెజీఎఫ్, సలార్ లాంటి మాస్ మాసివ్ యాక్షన్ ఫిల్మ్స్ తర్వాత ప్రశాంత్ నీల్ ఇప్పుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో కలిసి రూపొందిస్తున్న ‘డ్రాగన్’పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. రీసెంట్‌గా విడుదల చేసిన ఓ ఫొటో ఈ అంచనాలను మరింత పెంచేసింది. సముద్ర తీరంలో ప్రశాంత్ నీల్–ఎన్టీఆర్ చర్చిస్తున్న స్టిల్ ఒకటే సోషల్ మీడియాలో వైరల్ అయిపోయింది. ఇక ఆ ఫొటో వెనుక ఉన్న మూడ్, మిస్టరీ... అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఈ ఫొటో చూస్తే ఖచ్చితంగా ఇదేదో సీన్ ప్రిపరేషన్ అయ్యే క్షణం అనిపిస్తోంది. మరీ ముఖ్యంగా, సముద్రం అద్దంగా నిలిచేలా బీచ్‌పై మాస్ డైరెక్టర్ నీల్ ఎన్టీఆర్ ఇద్దరూ మాట్లాడుకుంటున్నా స్టిల్లో... ఏదో బలమైన సన్నివేశాన్ని సూచిస్తుంది. ఫ్యాన్స్ మాత్రం ఇది ఓ కీలక యాక్షన్ సీన్ కంటే ముందు ప్లానింగ్ కావచ్చని చెబుతున్నారు. నీల్ సినిమాల్లో సముద్రానికి ప్రత్యేక స్థానం ఉంటుంది.‘సముద్రం అంటే డైరెక్టర్ నీల్ కు చాలా ఫాంటసీ అని %ఖ+ఫీ% లోనే చూపించాడు.. హీరో ఎలివేషన్స్ ను అందులో సముద్రంతో పోల్చడం బాగా హైలెట్ అయ్యింది. ఇక ఇప్పుడు ఎన్టీఆర్ డ్రాగన్ లో కూడా ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతుంది. ఇదంతా చూస్తుంటే.. ప్రశాంత్ నీల్ సముద్రాన్ని ఎలివేషన్ వెపన్ గా ఉపయోగించడంలో మాస్టర్ అనిపించుకుంటున్నారు.ఇప్పుడు మంగళూరులో ఓ భారీ పోర్ట్ సెట్‌ను ఈ సినిమా కోసం సిద్ధం చేసినట్లు సమాచారం. అంటే సముద్రాన్ని కేవలం బ్యాక్ డ్రాప్‌గానే కాకుండా, కథలో కీలక అంశంగా చూపించే ఛాన్స్ ఉంది. కంటే డేంజరస్ ఎలివేషన్స్ ఇచ్చేలా ఉన్నట్లు అర్థమవుతుంది. కథలో వాస్తవతను మిక్స్ చేస్తూ విజువల్‌గా విభిన్న అనుభూతిని అందించడంలో ఆయనకు సాటి లేరు. ఇక ఎన్టీఆర్ హీరోగా నటిస్తుండటం.. ఆయన యాక్షన్ ప్రెజెన్స్.. ఎమోషనల్ డెప్త్ కలిగిన కథతో మిక్స్ చేస్తే.. డ్రాగన్ భారీ స్థాయిలో పేలే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. మ్యూజిక్‌కు కెజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ పని చేస్తున్నారు. ఈ సినిమా 2026 సమ్మర్‌లో పాన్ ఇండియా విడుదల కానుంది. ఇందులో రుక్మిణి వసంత కథానాయికగా నటించనుండగా, తెలుగు సినిమా చరిత్రలో మరిచిపోలేని యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే ఆలోచనతో టీమ్ పని చేస్తోంది.



# రామాయణం: ఎట్టకేలకు రావణుడి ఎంట్రీ

భారతీయ పురాణేతిహాసం రామాయణం కథతో తెరకెక్కించిన ఆదిపురుష్‌డిజాస్టర్ అయ్యాక, మళ్లీ అదే కథతో సినిమా తీస్తూ నిరంతరం వార్తల్లో నిలుస్తున్నారు నితీష్ తివారీ. దంగల్ లాంటి ఇండస్ట్రీ సెన్సేషనల్ హిట్ ని ఇచ్చిన నితీష్ ఇలాంటి ప్రయత్నం చేస్తుండడం, అతడితో రణబీర్ కపూర్ లాంటి స్టార్ కలవడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలేర్పడ్డాయి. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తుండగా, సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తోంది. ఇందులో దిగ్గజ తారలు కీలక పాత్రల్లో నటిస్తుండడంతో సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. అయితే రామాయణంలో అత్యంత కీలక పాత్ర అయిన రావణాసురుడిగా కేజీఎఫ్ స్టార్ యష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. చాలా కాలంగా ప్రధాన విలన్ రావణాసురుడి పాత్రపై సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని ప్రచారం సాగుతున్నా, అందులో ఎలాంటి నిజం లేదని తాజాగా స్పష్టత వచ్చింది. కేజీఎఫ్ యష్ పై ప్రారంభంలో కేవలం ఫోటోషూట్ మాత్రమే చేసారు. ఆ తర్వాత అతడు ఎలాంటి సన్నివేశాల్లోను నటించలేదు. ఎట్టకేలకు యష్ చిత్రబృందంతో చేరబోతున్నారని తెలుస్తోంది. మరో వారంలో ముంబైలో రామాయణం పార్ట్ 1 షూటింగ్‌లో యష్ పాల్గొనబోతున్నాడు. రావణుడి పాత్రపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కించనున్నారు. ఈ పౌరాణిక ఇతిహాసంతో తన ప్రయాణానికి శుభారంభం కోసం యష్ మొదట ఉజ్జయినిలోని శ్రీ మహాకాళేశ్వర్ ఆలయాన్ని సందర్శించి దైవిక ఆశీర్వాదం పొందుతాడని తెలుస్తోంది. ఏదైనా కొత్త సినిమా షూటింగ్ ప్రారంభిస్తుంటే యష్ కచ్చితంగా దేవాలయాలను సందర్శిస్తాడు. రావణాసురుడు మహాదేవ్ భక్తుడు కాబట్టి యష్ తప్పనిసరిగా ఆలయాన్ని సందర్శించి దైవం ఆశీస్సులు తీసుకుంటాడు. ఈ సినిమా కోసం ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ నమిత్ మల్హోత్రాతో కలిసి యష్ మాన్ స్టర్ మైండ్ క్రియేషన్స్ భారీ పెట్టుబడులు పెడుతోంది. యష్ ఈ ఫ్రాంఛైజీకి సహనిర్మాతగా కొనసాగుతున్నారు. ఎట్టకేలకు ఏప్రిల్ చివరి నుండి తన సన్నివేశాల చిత్రీకరణను ప్రారంభించనున్నాడు. మరోవైపు యష్ నటించిన టాక్సిక్ 19 మార్చి 2026న విడుదలవుతుందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. కన్నడం, ఇంగ్లీష్ లో తెరకెక్కించిన ఈ సినిమాని దక్షిణాది అన్ని భాషలు సహా హిందీలోను అత్యంత భారీగా విడుదల చేయనున్నారు. ఎమోషనల్ కంటెంట్ తో సినిమాలు అందించే అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

# ఇది అందరినీ నవ్వించే సినిమా

**: సంపూర్ణేష్ బాబు**




సంపూర్ణేష్‌బాబు హీరోగా నటించిన ‘సోదరా’ సినిమా విడుదలకు సిద్ధమైంది. మన్‌మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ టీం మీడియాతో ముచ్చటించింది. సంపూర్ణేష్‌బాబు మాట్లాడుతూ.. ‘సోదరా’ సినిమా అందరినీ నవ్విస్తుందని చెప్పాడు. ఇది కుటుంబంలోని అన్నదమ్ముల కథ అని, ప్రతి ఒక్కరినీ నవ్విస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో ఏడిపిస్తుందని కూడా చెప్పారు. సినిమా చూస్తుంటే నిజ జీవితంలో జరిగిన ఘటనలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నాడు. ఈ సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ ఎంత ఉంటుందో, ఎమోషన్ కూడా అంతే ఉంటుందని సంపూ తెలిపాడు. ఫ్యామిలీ మొత్తం ఎంచక్కా నవ్వుకునేలా ఈ సినిమా ఉంటుందని వివరించాడు. ‘ఎ’ సినిమాలో ఉపేంద్ర లాంటి పాత్ర చేయాలని ఉందని సంపూర్ణేష్ చెప్పుకొచ్చాడు. ఈ మూవీలో నటిస్తున్న మరో నటుడు సంజోష్ మాట్లాడుతూ.. సంపూర్ణేష్‌తో కలిసి బ్రదర్‌లా నటించడం చాలా సంతోషంగా ఉందన్నాడు. అన్నదమ్ముల మధ్య తలెత్తే మనస్పర్థలను ఈ సినిమా ఎత్తి చూపిస్తుందని పేర్కొన్నాడు. ప్రతి ఒక్కరినీ ఇది టచ్ చేస్తుందన్నారు. ఈ మూవీ చూస్తే అన్నదమ్ముల బంధాలు మరింత బలపడతాయని చెప్పారు. నేటి తరం ప్రేక్షకులకు తగ్గట్టుగా ఎమోషన్‌తోపాటు కామెడీని కూడా మిక్స్ చేసి చూపిస్తున్నట్టు సంజోష్ వివరించాడు.

# చంపేస్తామని హీరోకి బెదిరింపులు...!



బాలీవుడ్ సెలబ్రిటీలను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ భయపెడుతోంది. స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌ను పలు సార్లు బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు చంపేస్తామంటూ హెచ్చరించిన విషయం తెల్సిందే. ఒకసారి ఏకంగా సల్మాన్ ఖాన్‌పై కాల్పులకు తెగబడ్డారు. దాంతో ప్రస్తుతం సల్మాన్ ఖాన్‌కి ప్రభుత్వం హై సెక్యూరిటీని కల్పించింది. అంతే కాకుండా ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు సైతం బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ప్రమాదం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు బాలీవుడ్ యంగ్ హీరో అభినవ్ శుక్లా సైతం బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు ఎదుర్కొన్నాడు. సోషల్ మీడియా ద్వారా బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు అభినవ్ శుక్లాను హెచ్చరిస్తూ పోస్ట్ చేశాడు. బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి వచ్చిన బెదిరింపులను అభినవ్ శుక్లా సోషల్ మీడియా ద్వారా షేర్ చేశాడు. సదరు వ్యక్తి తనను తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడిగా చెప్పుకున్నాడు. అంతే కాకుండా అసిమ్‌ను గౌరవించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అంటూ హెచ్చరించాడు. సదరు వ్యక్తి బెదిరింపులను సోషల్ మీడియా ద్వారా పోలీసు శాఖకు అభినవ్ తెలియజేశాడు. తన కుటుంబ సభ్యులకు సైతం ప్రమాదం పొంచి ఉందని అభినవ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చిన బెదిరింపులను ఆయన లైట్ తీసుకోకుండా పోలీసులకు సమాచారం అందించడం మంచిదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.